

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం | 15 నవంబర్ 2023 | www.navatelangana.com

కమల్‌హాసన్‌ను మించిన నటుడు పొంగులేటి

- పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి



2లో...


నన్ను, రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు కేసీఆర్ కుట్రలు

- పదవులు ఉన్నా లేకున్నా మీ మధ్యనే ఉన్నా
- తిరుమలాయపాలెంలో పొంగులేటి విస్తృత ప్రచారం



8లో...

వనమాను వెంటాడుతున్న జలగం



- నాడు అనార్హతపై నేడు ప్రజాక్షేత్రంలో
- మారని వనమా తనయుడి తీరు
- తీవ్ర అసంతృప్తిలో ద్వితీయ శ్రేణి నాయకులు
- జర్నలిస్టులపై సైతం దురుసు ప్రవర్తన
- వనమా గెలుపు నల్లేరు మీద నడకేనా..?
- మూడోస్థానానికి పరిమితమా..?
- చాప కింద నీరులా జలగం వ్యవహారం

కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి జలగం వెంకట్రావు వెంటాడుతున్నాడు. గత ఎన్నికల్లో తప్పుడు అఫిడావిట్ జారీ చేశారని గత ఐదు సంవత్సరాలుగా న్యాయస్థానంలో వెంటాడిన జలగం ప్రస్తుతం ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోనూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి బరిలో దిగి వెంటపడ్డాడు. ఆయన రాకతో వనమా అయోమయంలో పడ్డారని నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుతున్నారు. రాజకీయ విశ్లేషకులు సైతం చెప్తున్నారు.



వివరాలు 3లో...



నవతెలంగాణ-పాల్వంచ



నేడు అభ్యర్థుల తుది జాబితా వెల్లడి

నవతెలంగాణ పాల్వంచ

బుధవారం నామినేషన్ ఉప సంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నందున రిటర్నింగ్ అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, పోలింగ్ స్లిప్పులు పంపిణీ తదితర అంశాలపై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 15 నుంచి ఓటర్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నందున ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఓటరుకు పోలింగ్ స్లిప్పులు అందాలని చెప్పారు. పర్యవేక్షణకు నోడల్ అధికారిని నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతిక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే భాస్కర్‌ను గెలిపించండి

- మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సిపిఐ(ఎం)తోనే సాధ్యం
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్





నవతెలంగాణ-చింతకాని

ప్రజల పక్షాన పోరాడే కార్మిక సంఘాల నాయకుడు సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు కోరారు. మంగళవారం మండల పరిధిలోని వందనం, కొదుమూరు, లచ్చగూడెం, రాఘవాపురం, నేరడ, చింతకాని, నరసింహపురం, కోమట్లగూడెం, ప్రొద్దుటూరు గ్రామాల్లో అభ్యర్థి పాలడుగు భాస్కర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం చట్టసభల్లో సామాన్యుని గొంతును అసెంబ్లీలో వినిపించేందుకు పోరాటాల నాయకుడు పాలడుగు భాస్కర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపితో దోబూచులాడుతుందని బిజెపి వ్యతిరేక పోరాటంలో కేసీఆర్ కలిసి రావడం లేదన్నారు. మతం పేరుతో బిజెపి దేశంలో చేస్తున్న అరాచకాలకు అడ్డు లేదన్నారు. అవకాశవాద రాజకీయాల కోసం ఊసరవెల్లిలా పార్టీలు మార్చే బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజును, మధిరలో మూడుసార్లు గెలిచి ఉన్నత పదవులు అనుభవిస్తూ స్వంత ప్రయోజనాల కోసం మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో మధిరను ఉంచిన మల్లు భట్టి విక్రమార్కలను ఓడించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే పాలడుగు భాస్కర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి గెలిపించాలన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజల పక్షాన పోరాడే కార్మిక కర్షక పక్షపాతి పాలడుగు భాస్కర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీ అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మధిర సమగ్రాభివృద్దే నా ధ్యేయం అని, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం డబ్బు సంచులతో వచ్చే వారిని ఓడించి ప్రజా సమస్యలపై పోరాడే తనను గెలిపిస్తే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చేస్తానని, ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక నవుతానన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, చింతకాని సహకార సంఘం ఉపాధ్యక్షులు మాదినేని రవి, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, రాచబంటి రాము, గడ్డం రమణ, నన్నక కృష్ణమూర్తి, దేశ బోయిన ఉపేందర్, కాటాబత్తిని వీరబాబు, మద్దిన్ని బసవయ్య, పులి యజ్ఞ నారాయణ, పంగా గోపయ్య, కిరణ్ బాబు, గడ్డం కోటేశ్వరరావు, పొట్ల కోటేశ్వరరావు, మేకపోతుల శ్రీను, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతిలోగా 'దళితబంధు' అందించి రుణం తీర్చుకుంటా

8లో...

- లేకుంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లడగం : సండ్ర

సీఎం సభ చారిత్రాత్మకం...

5లో...

- సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- సమావేశంలో విప్ రేగా



నవతెలంగాణ 02

ఖమ్మం

బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని గెలిపించండి !!



నవతెలంగాణ-వైరాటౌన్

వైరా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం, ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు జరగాలంటే చట్టసభల్లో ప్రజల తరఫున మాట్లాడే కమ్యూనిస్టులు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందుకు వైరా నియోజక వర్గంలో సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని గెలిపించాలని బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ సభ్యుల సమావేశం చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన బోడేపుడి భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో గత పది సంవత్సరాలు కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. వైరా ప్రాజెక్టు సాగునీటి సమస్యలు అలాగే ఉన్నాయని, ప్రస్తుతం ప్రాజెక్టు కింద 20,000 ఎకరాల్లో సాగులో ఉన్న వారి పొట్ట దశకి వచ్చిందని, నీళ్లు అందక చివరి భూములు ఎండిపోతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. వైరా నియోజకవర్గంలో కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు, ఏన్కూర్ మండలాల్లో 80 శాతం ఉన్న పోడు రైతుల సమస్య తీవ్రంగా ఉందని, పోడు పట్టాలు ఎన్నికలు వస్తేనే ప్రభుత్వాన్ని గుర్తుకొచ్చే పరిస్థితి ఉందని, గిరిజన యూనివర్సిటీ హామీలు అలాగే మిగిలి ఉన్నాయని తెలిపారు. వైరా నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల నాడే ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని శంకుస్థాపన చేసి శిలాఫలకం లేసి వదిలేసారని, గత పది సంవత్సరాలు కాలంలో ప్రభుత్వం ప్రకటించిన హామీలు నామమాత్రంగా కూడా అమలుకు ప్రభుత్వం ప్రయత్నించ లేదని అన్నారు. వైరా నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కమ్యూనిస్టులే వైరా సమస్యల పరిష్కారానికి సరైన దిక్సూచి అంటున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి సిపిఐ(ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తమ ఓటు వేయాలని అడగాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, మాడపాటి మల్లికార్జున్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నరసింహారావు, షేక్ జమాల్, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, తోట కృష్ణవేణి, ఓర్పు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

మల్లు భట్టికి టీడీపీ మద్దతు

నవతెలంగాణ- ముదిగొండ

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజకవర్గ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కకు ముదిగొండ మండల తెలుగుదేశం పార్టీ మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎన్నికల్లో భట్టికి ఓట్లు వేసి గెలిపించినట్లు టిడిపి శ్రేణులు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు బొడ్డు రామారావు, నాయకులు సాదినేని శ్రీనివాస్,మాదాల శ్రీను, పుచ్చకాయల నాగేశ్వరరావు, నారపొంగు వీరబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెట్ బాబు ఉసికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెంలో ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ బట్టి విక్రమార్కకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరంశెట్టి భాస్కరరావు, మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకటనర్సయ్య, షేక్ షాబాషా, బుర్రా నారాయణ, షేక్ బాబు, జానకి శివ, షేక్ తురాబా, సూరంశెట్టి రాజేష్, షేక్ బాజీ, సూరంశెట్టి శ్రీనివేణి, వేములపల్లి వాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లింగాల కమల్‌రాజును గెలిపించండి

నవతెలంగాణ -ఎర్రుపాలెం

కొత్తపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లింగాల కమల్ రాజును గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, సర్పంచ్‌లు మొగలి అప్పారావు, కత్తి నాగమణి, ఎంపీటీసీ లక్ష్మీ, కత్తి రవి పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించండి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

రాష్ట్ర శాసన సభలో ప్రజా సమస్యల పైన గ్రామాల అభివృద్ధిపైన పాలక పార్టీలను ప్రశ్నించే ప్రజా గొంతుకని అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ప్రజలను కోరారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంతో పాటు నరసింహాపురం, పెగళ్లపాడు గ్రామాలలో మధిర నియోజక వర్గ శాసన సభకు సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, కెవిపిఎస్ నియోజకవర్గ నాయకులు పల్లెకంటి విల్సన్, గామాసు జోగయ్య, సగ్గుర్తి సంజీవరావు, రామిశెట్టి సురేష్, షేక్ నాగుల మీరా, కోటి సుబ్బారెడ్డి, దూదిగం బసవయ్య, హుస్సేన్‌రావు, నాగులవంచ వెంకట్రామయ్య, నక్క పుల్లారావు, కొండేపాటి తిరుపతిరావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ

సీపీఐ(ఎం) నిత్యం ప్రజల పక్షాన్ని పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ నగర్, మంగాపురం పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. జన సమస్యలపై నిత్యం పోరాడే ఉద్యమ నాయకులను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యలతో పాటు, పల్లెలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకటనరసయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కమల్‌హాసన్‌ను మించిన నటుడు పొంగులేటి

పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవ తెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి తన మోసకారి మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఆయన కమల్ హాసన్ కంటే మంచి నటుడని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మండల పరిధిలోని ఏదులాపురం, గొల్లగూడెం, ముత్తగూడెం, ఆరెకోడు, చింతపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏదులాపురంలో ప్రచారానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. గతంలో ఈ ప్రాంత ప్రజల గురించి పట్టించుకోని వ్యక్తి తాను ప్రజలకు అది చేస్తా, ఇది చేస్తానంటూ అమలు కానీ హామీలు ఇస్తున్నారని విమర్శించారు. మాయ మాటలు చెప్పే వారిని ప్రజలు నమ్మవద్దన్నారు. తనకు ఇక్కడే ఓటు ఉందని తాను వ్యాపార రీత్యా హైదారాబాద్ వెళ్లినప్పటికీ ఈ ప్రాంత బిడ్డనే అన్నారు. గతంలో ఇతర ప్రాంతం నాయకున్ని గెలిపిస్తే అతను తన స్వార్థం చూసుకున్నాడని, కానీ ప్రజల బాగోగులు పట్టించుకోలేదని, తాను అలా కాదని ఎప్పటికి పాలేరు ప్రజలతోనే ఉంటానన్నారు. దానవాయి గూడెం, పాపిటపల్లి రహదారి విస్తరణను గతంలో మంత్రులుగా చేసిన వారు కూడా చేయలేక పోయారని, తాను ఆ పనిచేశానని వివరించారు. గొల్లగూడెం వద్ద ఎన్నెస్పీ కాలువపై రెండు వంతెనల నిర్మాణం జరుగుతుందన్నారు. పాలేరు ప్రజల కష్ట సుఖాల్లో నిత్యం వారితోనే ఉన్నానని, ఎప్పటికీ అలాగే ఉంటానని హామీ ఇచ్చారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరు ప్రజలకు ప్రభుత్వ నిధులతో పాటుగా, తన సొంత నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కందాళ ఉపేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుత కాలంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కందాళ ఉపేందర్ రెడ్డి లాంటి నాయకుడు అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. పాలేరులో ఉపేందర్‌రెడ్డి గెలిస్తే పాలేరు ప్రజలు గెలిచినట్టేనని నామా అన్నారు. పోలేపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల కుటుంబాలు వారు కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పిటిసి యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు గోపాల్, నాయకులు జీవన్ కుమార్, మైబెల్లిసాహెబ్, ముత్యం కృష్ణారావు, గూడా సంజీవరెడ్డి, వెంపటి ఉపేందర్, సర్పంచులు వెంకటనారాయణ, లావణ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకుల్ని అసెంబ్లీకి పంపాలి

నేడు తమ్మినేని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి

సీపీఐ(ఎం)మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి

నవతెలంగాణ- కూసుమంచి



ప్రజా సమస్యలపై సత్తా ఉన్న నాయకుడ్ని అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి పిలుపునిచ్చారు. పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పలు గ్రామాలలో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మండలంలోని ముత్యాలగూడెం, కృష్ణాపురం, పోచారం, చౌటపల్లి, బోడియ తండా, బండమీది తండ, గైగొళ్ళపల్లి గ్రామాల్లో తమ్మినేని వీరభద్రం ప్రచారం ఉందని, ఆయా గ్రామాల పార్టీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

తుమ్మల తనయుడు యుగంధర్

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు గెలుపు కోసం ఆయన తనయుడు తుమ్మల యుగేందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పొందండి అని అన్నారు. కార్యక్రమంలో షేక్.ఇమామ్, ఎస్.కె. వసీం, ఫయాజ్, మడూరి సైదారావు, షేక్ జానిమియా, గౌస్ పాషా, రంజాన్, సయ్యద్ అహ్మద్, సయ్యద్ వాజిద్, షేక్.అబ్దుల్, రెహమాన్, బలుసు నాగేశ్వరరావు, తాజుద్దీన్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వనమాను వెంటాడుతున్న జలగం

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకు నియోజకవర్గంలో చేయి గుర్తు లేదని పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించడంతో గెలుపు సునాయాసం అని భావించిన వనమాకు నామినేషన్ల ఆఖరి రోజు జలగం నామినేషన్ దాఖలు చేయడంతో కంగు తిన్నారు. అభివృద్ధి కావాలా అరాచకాలు కావాలా ఓటర్లు తేల్చుకోవాలని ప్రచారం చేపట్టారు. ఆయన రాకతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు చాప కింద నీరుగా మారాయి. గెలుపు స్థానం నుంచి మూడో స్థానానికి అధికార పార్టీ అభ్యర్థి చేరుకుంటారని వినడి. కర్ణుడిచావుకు సవలక్ష కారణాలు ఉన్నట్లు వనమా వెంకటేశ్వరరావును ఒక వైపు అధికార పార్టీపై అసమ్మతి మరోవైపు తనయుడు రాఘవేంద్రరావులో మార్పు రాకపోవడం అరాచకాలు తగదు నమ్మా అంటూ జలగం వెంకట్రావు ప్రవేశం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తనయుడు దళారులను అడ్డం పెట్టుకొని దళిత బంధు, బీసీ బందు మైనార్టీ రుణాలు, గృహలక్ష్మి పేరుతో కోట్లు దండుకున్నారని ఆరోపణలు నియోజకవర్గంగా వెలుపడుతున్నాయి. ఎన్నికల షెడ్యూలు రావడంతో ఆ పథకాలకు బ్రేక్ పడడం, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రచారంతో పథకాలు మాకొద్దు మా డబ్బులు మాకు ఇవ్వమని బాధితులు గోడు పెట్టుకుంటున్నారు. ఏకంగా ప్రచార రథాలను కూడా అడ్డుకొని నిర్వహిస్తుండడం గమనార్హం. మరోవైపు వనమాకు ఓటు వేసే గెలిపించడం అంటే అతని తనయుడు చేత తిట్లు తినడమేనని కార్యకర్తలు, కౌన్సిలర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్తలు రాసిన జర్నలిస్టులపై దుర్భషలాడడం, అమర్యాదగా ప్రవర్తించడం అతన్ని కలవడానికి వచ్చిన జర్నలిస్టులను గంటల తరబడి పట్టించుకోకపోవడంతో నియోజకవర్గంలో చాలామంది జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రంలోని ఎక్కడా లేనివిధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థి తనయుడు జర్నలిస్టుల పట్ల వారి వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇటు కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెం సిటీ కేటాయించడం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు ప్రచారంలో దూసుకుపోతున్నడంతో అధికార పార్టీ అభ్యర్థి మాత్రం జనాలు తరలింపుకు అష్ట కష్టాలు పడుతూ వారికి అనేక రకాలుగా అమ్యామ్యాలతో సభలకు రప్పించుకుంటున్నారని విమర్శలు ప్రజల మధ్యనే వినిపించడం విశేషం. ఏది ఏమైనా కొత్తగూడెం నియోజకవర్గంలో తొలిసారిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వనమా వెంకటేశ్వరరావుకు గెలుపు నల్లేరు మీద నడికేనా అన్నట్లు ఉందని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

ఆదరిస్తే కష్టాసుఖాల్లో భాగస్వామ్యమౌతా..

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య వీరభద్రం

- ఆలోచించండి ఓట్లు వేయండి

: బొంతు రాంబాబు

నవతెలంగాణ-కొణిజర్ల

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరిస్తే ఎమ్మెల్యేగా గెలిచి మీ కష్టసుఖాల్లో భాగసౌమ్యమౌతనని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఎల్లన్ననగర్, విక్రమ్ నగర్, ఉప్పలచెలక ,శ్రీనివాస్ నగర్ ,గద్దలగూడెం ,అంజనాపురం, గుబ్బగుర్తి,పెద్ద రాంపురం, లక్ష్మీ పురం, మంగాపురం, మెకాలకుంట గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి భూక్య వీరభద్రం, బొంతు రాంబాబు తాళ్లపల్లి క్రిష్ణలు ప్రసంగించారు. ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే బడుగు బలహీన వర్గాల, రైతులు, పోడుసాగుదారుల సమస్యలు పరిష్కరిస్తానని ప్రశ్నించే అభ్యర్థిని గెలిపిస్తేనే ఓటుకి గౌరవం లభిస్తుందన్నారు. ముందుగా సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం స్థానిక ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల కమిటీ సభ్యులు గద్దలగూడెం సర్పంచ్ పూల్లూరి వెంకటేశ్వర్లు, దొడ్డపనేని క్రిష్ణార్జున్ రావు, అన్నారావు వెంకటేశ్వర్లు, డాక్టర్ బోయినపల్లి శ్రీనివాస్ రావు, గుడ్ల వెంకటేశ్వర్లు, యాసా జగ్గారావు, తేజావత్ సీతారాములు డీవైఎఫ్ఐ నాయకులు వేముల సాంబ యాసా వెంకటేశ్వర్లు, తోగర ఆశోక్, బుర్రి కొండయ్య పాల్గొన్నారు.



అమ్మపాలెంలో ఐద్వాప్రచారం

మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ఐద్వా ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యాక్షురాలు మెరుగు రమణ మండల కార్యదర్శి తాళ్లపల్లి విజయ, భూక్య విజయ, దారాగాని రాములు బొమ్మగాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద మతతత్వ రాజకీయ పార్టీలను ఓడించండి

సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి

- బీజేపీ ముందు మోకరిల్లుతున్న బిఆర్ఎస్

- జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్

నవతెలంగాణ-పెనుబల్లి



అవకాశవాద కాంగ్రెస్, బీఆర్ఎస్, మతతత్వ బిజెపి శాసనసభ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. మంగళవారం పెనుబల్లి మండలంలోని బ్రహ్మలకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతలకు, మతతత్వం పరమావిదిగా అధికారం చలాయిస్తున్న బీజేపీని, వత్తాసు పలుకుతున్న బిఆర్ఎస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక పోరాటాల్లో పాల్గొని ప్రజల కోసం జైలుకెళ్లానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బ్రహ్మలకుంట తాళ్లపెంట, చీనియ తాండ, గంగాదేవి పాడు, పెనుబల్లి రామచంద్ర రావు బంజర్, బయన్నగూడెం గ్రామాల్లో ప్రచార కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శీలం పకీరమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి శేషు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కండి సత్యం, మిట్టపల్లినాగమణి, రాజనేని మంగమ్మ, నాగేశ్వరి, వసుంధర, ప్రజా సంఘాల నాయకులు తడికమల్ల చిరంజీవి, ప్రజానాట్య మండలి కళాకారులు పాల్గొన్నారు.

న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం

నవతెలంగాణ-వైరా

పండిట్ జవహర్లాల్ నెహ్రూ 134వ జయంతిని పురస్కరించుకొని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ డాక్టర్ పి. భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మరియు ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూల మాలలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్. పి. భుమేష్ రావు, డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళి కృష్ణ, కుర్రా సుమన్ లగడపాటి ప్రభాకర్ , మాట్లాడుతూ అందరం అనుభవించే బాల్యం అమూల్యమైన వరం అని, అందుకే దేశవ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవం ను జరుపుకుంటామన్నారు. దీనికి కారణం మన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు గారి జన్మ దినోత్సవం. ప్రధానిగా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ బాలలంటే మక్కువతో ప్రతి రోజు వారికోసం కేటాయించుకొని పిల్లలతో సరదాగా గడిపేవాడు. పిల్లలు పండిట్ నెహ్రు ను ప్రేమగా 'చాచా' అని పిలుచుకొనే వారని. పిల్లలను జాతి సంపదగా బావించే వారని అన్నారు. ఎ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

మధు విద్యాలయంలో బాలల దినోత్సవం





నవతెలంగాణ-వైరాటౌన్

పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక మధు విద్యాలయంలో బాలల దినోత్సవం వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని నెహ్రూ సేవలను కొనియాడారు. నేటి విద్యార్థులు విద్యాసాంకేతిక రంగంలో ఏ విధంగా రాణించాలో వివరిస్తూ బాలలను ఉద్దేశించి సందేహాన్ని ఇచ్చారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, విచిత్ర వేషధారణలతో ఆటలు, పాటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, కోశాధికారి మల్లెంపాటి నర్మదా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, సిబిఎస్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల హెడ్మాస్టర్ సౌజన్యం, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

తమ్మినేని తనయుడు సంఘమిత్ర ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మం



పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ తమ్మినేని తనయుడు తమ్మినేని సంఘమిత్ర శివ మంగళవారం 60వ డివిజన్ రామన్నపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో మంచి స్పందన ఉందని, ఇదే స్ఫూర్తితో సిపిఎం తమ్మినేని వీరభద్రంను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జి పి.సంగయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, రామన్నపేట శాఖ కార్యదర్శి కూచిపూడి మధు, కూచిపూడి గోపయ్య, డివైఎఫ్ఐ నాయకుడు పడిగల నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు తాటికొండ శ్రీను, కూచిపూడి వెంకన్న, చావా వెంకటేశ్వర్లు, కూచిపూడి నాగేశ్వరరావు, ఎస్‌కే భక్తి జానీ, ఎస్‌కే సర్వర్ మియా, ఎస్‌కే రియాజ్, ఎస్‌కే బాబా, రజాలి, ధరావత్ రాందాస్,, భూక్యా హర్ సింగ్, ఆరెంపల రామారావు, ఆరెంపల యాకూబ్, ఆర్‌ఎంపి యాకూబ్, రమన బోయిన సంగయ్య, రమనబోయిన మధు, ఆరెంపల నరేష్, కూచిపూడి నవీన్, రేబల్లి తిరపయ్య రేపల్లి రవి, పడిగల వీరయ్య తదితరులు పాల్గొన్నారు .

మిత్రపక్షాల సహకారంతో 'రాగమయి' గెలుపు తథ్యం

- బీఆర్‌ఎస్ బూటకపు హామీలు ప్రజలు నమ్మరు
- ఆరు గ్యారంటీలకు ప్రజల్లో విశేష స్పందన
- జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్

నవతెలంగాణ-సత్తుపల్లి




ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలైన సీపీఐ, టీడీపీ సహకారంతో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి గెలవడం తథ్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో దయానంద్ విలేకర్లతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ బూటకపు హామీలను ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే సత్తుపల్లిలో దళితబంధును ప్రకటించారన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, డ్రైనేజీలు కావన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడం అభివృద్ధన్నారు. నా కుల ధ్రువీకరణ పత్ర విషయమై నానుంచి ఎలాంటి విచారణ జరపకుండానే కలెక్టర్‌తో రద్దుచేయించి నేను ఎన్నికల బరిలో లేకుండా చేసినా ఈ ఎన్నికల్లో ఓడించేందుకు నా భార్య రాగమయి చాలన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నామని దయానంద్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ధనబలముంటే కాంగ్రెస్‌కు ప్రజా బలముందన్నారు. డాక్టర్ రాగమయిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు చేతిగుర్తుపై ఓట్లేసి అఖండ విజయం చేకూర్చి పెట్టాలని దయానంద్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, బీసీసంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సీపీఐ, టీడీపీ నాయకులు దండు ఆదినారాయణ, బొంతు శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చల్లగుళ్ల నరసింహరావు, కొత్తూరు ప్రభాకరరావు, శివా వేణు, సోమరాజు సీతారామారావు, గాదె చెన్నకేశవరావు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, ఎస్కే నాగుల్‌మీరా నరుకుళ్ల అప్పారావు, ధనుంజయరావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు అధికారం ఇస్తే సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి

- వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు అందిస్తాం
- అందరివాడు సండ్రను గెలిపించండి
- పలు గ్రామసభల్లో బండి పార్థసారథిరెడ్డి

నవతెలంగాణ- కల్లూరు



బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించి అధికారం ఇస్తే వచ్చే ఖరీఫ్ నాటికి గోదావరి జలాలు సీతారామ ప్రాజెక్టు ద్వారా సరఫరా చేసి రైతన్నల కాళ్లు కడుగుతామని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. మంగళవారం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. బత్తులపల్లి, కప్పల బంధం, కల్లూరు, లింగాల, చెన్నూరు, పెద్ద కోరుకొండి, పోచారం, చిన్నకోరుకొండి, పేరువంచ, కొర్లగూడెం తదితర గ్రామాల్లో జరిగిన గ్రామ ఆత్మీయ సమ్మేళనాల్లో పార్థసారథరెడ్డి ప్రసంగిస్తూ సాగునీటి కొరతతో ఈ సంవత్సరం పంటలు పండలేదని గోదావరి జలాలు వస్తేనే ఈ సమస్య మనకు పరిష్కారం అవుతుందన్నారు. కేసీఆర్‌తో దమ్మపేటలో మాట్లాడినప్పుడు అధికారంలోకి రాగానే సీతారాం ప్రాజెక్టు పూర్తి చేస్తామని తనతో చెప్పారని అన్నారు. అందరితో కలిసిపోయి అందరివాడు లాగా ఉంటూ ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుకొచ్చి అండగా నిలబడే సండ్ర వెంకట వీరయ్యను గెలిపించాలని అన్నారు. మీ గ్రామాల్లో ఏ చిన్నపాటి అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సొంత డబ్బులు పెట్టైనా సమస్య పరిష్కరిస్తానని ఆయా గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మానవతారాయి, జడ్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాలపు రామారావు, గొర్ల సంజీవరెడ్డి, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, సర్పంచులు శీలం సత్యనారాయణ రెడ్డి, నందిగాం ప్రసాదు, దేవరపల్లి అరుణ, పాలేపు లక్ష్మీకాంతమ్మ, వేము రత్తమ్మ, సండ్రు అన్నపూర్ణ, నామ రాధమ్మ, అంకిరెడ్డి అనుష రెడ్డి, బైరెడ్డి నరసింహారెడ్డి, బోబోలు లక్ష్మణరావు, సరాబు వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు, జమలయ్య, పుసులూరి శ్రీనివాసరావు, సర్పంచ్ శీలం సత్యనారాయణ రెడ్డి, అన్వి రెడ్డి, వైస్ సర్పంచ్ మాధవ రెడ్డి, సాంబశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) హయంలోనే ఖమ్మం సకల అభివృద్ధి

- పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగింపు
- పోరాటానికి నాయకత్వం వహించిన నాకు ఓటేయండి
- సీపీఐ(ఎం) ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం వన్‌టౌన్ ప్రాంతాలలో సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విస్తృతంగా ప్రచారం చేశారు.సీపీఐ(ఎం) పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగించారని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన తనకు ఓటేయండి అని యర్రా శ్రీకాంత్ తెలిపారు. సీపీఐ(ఎం) హయాంలోనే ఖమ్మ సకలం అభివృద్ధి చెందిందని అని సీపీఐ(ఎం) నాయకులు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా అన్నారు. స్థానిక ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని గొరిల్లా పార్క్, పాత బస్టాండ్, కస్బా బజార్, కమన్ బజార్ ప్రాంతాలలో సీపీఎం వన్ టౌన్ కమిటీ అధ్వర్యంలో విస్తృతంగా షాప్ టు షాప్ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లా డుతూ.. పాత బస్టాండ్ ఎత్తివేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, చిరు వ్యాపారస్తులు నష్టపోతారని, సీపీఎం నాయకత్వంలో పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి దశలవారీగా పోరాటం చేసిన ఫలితంగానే మళ్ళీ కొనసాగించారనీ ఆయన తెలిపారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడేరా అని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, వన్ టౌన్ కార్యదర్శి యమ్.ఏ జబ్బార్, నాయకులు యంఏ.ఖయ్యూం, చింతల రమేష్, టి.ప్రవీణ్, షేక్ బేగం, భాగం అజిత, మీరా, చిన్న, శ్రీనివాస్, నాగరాజు, నాగేశ్వరరావు, రాంబాబు, జగన్ మోహన్‌రావు, సుధాకర్, భాస్కర్ రాజు, కృష్ణారావు, పుల్లారావు, లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరి అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి వెంకటేశ్వర్లు

ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 25వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్ వద్ద పంజా వెంకటేశ్వర్లు 25వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి ఎర్ర శ్రీకాంత్ మాట్లా డుతూ రాబోయే ఎన్నికలు ధనవంతులు, సామాన్యుల మధ్య పోటీగా ఉంటుందని అన్నారు. పంజా వెంకటేశ్వర్లుతో ఉన్నటువంటి సంబంధాలు వివరిస్తూ నీతి నిజాయితీకి మారుపేరైన చిర్రావూరి పాలనలో కౌన్సిలర్గా ఖమ్మం పట్టణ కమ్యూనిస్టు నాయకుడిగా గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 1974 రైల్వే సమ్మె సందర్భంగా జైలు జీవితం గడిపారని, ఎమర్జెన్సీలో అజ్ఞాతవాసంలో ఉన్నారని, ఖమ్మం నగరంలో మహిళా సంఘం నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని, నీతి నిజాయితీతో కౌన్సిలర్‌గా పనిచేశారని, ఆదర్శవంతమైన చిర్రావూరి, మంచికంటి బాటలో పనిచేశారని అన్నారు. తాను కూడా గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎంలో ఉంటూ అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పని చేస్తున్నప్పుడు ఖమ్మం పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో వెంకటేశ్వర్లు ఎనలేని కృషి చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాసేవకి అంకితమైనటువంటి వారిని గెలిపించు కోవాలని, రాజకీయాలను వ్యాపారం చేస్తున్నటువంటి వారిని ఓడించాలని అన్నారు. అనంతరం రిక్కా బజార్ సెంటర్ వద్ద వంజాకు వెంకటేశ్వర్లు స్థూపానికి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎంఏ ఖయ్యూం, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంజాకు లక్ష్మీ నారాయణరావు, సహాధ్యక్షులు చిలకమరి పుల్లారావు, నాగిశెట్టి రాధాకృష్ణమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మృదులాగార్ ఈశ్వర లింగం, కృష్ణ, బందారపు రవి తదితరులు పాల్గొన్నారు.

నా పదవిని ప్రజాసేవ కోసమే అంకింతం చేశా

బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

నవతెలంగాణ- ఖమ్మంకార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ నందు బీఆర్‌ఎస్ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అవ్వా పెన్షన్ వస్తుందా.. అంటు ఆప్యాయంగా పలకరించారు. వస్తుందయ్యా అదే నాకు ఆసరాగా ఉంది అంటూ బదులిచ్చింది.. అవ్వ.. ప్రతి నెల నాకు పెన్షన్ వస్తుంది అంటు అనేక గడపల నుండి అవ్వా..తాతలు బదులిచ్చారు..గతంలో మా ఇంటికి వచ్చి కళ్యాణ లక్ష్మీ చెక్కు మా ఇంటికి తెచ్చి ఇచ్చారు..అని ఒక మహిళా ఎంతో ఆప్యాయంగా పువ్వాడను పలకరించి కృతజ్ఞతలు తెలిపింది. ఆ చెక్కు ద్వారా పెళ్లి నిమిత్తం చేసిన చిన్న చిన్న అప్పులు తీర్చుకోగలిగినం అంటు కేసీఆర్‌కి, అజయ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపింది. మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పేదలకు, సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది అని అజయ్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో మేయర్ పునుకోల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ గోళ్ళచంద్రకళ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి షేక్.షకీనా, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, డివిజన్ స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ వల్లే ఖమ్మం అభివృద్ధి : మేయర్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో మేయర్ పునుకోల్లు నీరజతో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎమ్‌డి షబ్బీరుద్దీన్, గురుమూర్తి కలిసి పువ్వాడ గెలుపు కోసం బరిలోకి దిగారు. డివిజన్ మొత్తం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం జోరుగా సాగించారు. అభివృద్ధి ప్రదాత పువ్వాడ అజయ్ కుమార్‌కి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీనియర్ కార్పొరేటర్ సౌకత్ అలీ, మాజీ జిల్లా గ్రంధాలయం ఛైర్మన్ ఖామర్, షాదీఖానా ఛైర్మన్ మజీద్, షాదిఖానా డైరెక్టర్ ముజాహిద్, మైనార్టీ నగర అధ్యక్షుడు షంసుద్దీన్, హకీమ్, సొహెల్, నయీం, జాని, తజ్ముల్ల, అబ్బాస్, హుస్సేన్, డీజే కనకం తోడేటి లింగరాజు, మహిళా నాయకులు పర్వీన్, రమాదేవి, శైలజ పాల్గొన్నారు.

మదన్‌లాల్ విస్తృత పర్యటన

నవతెలంగాణ-కారేపల్లి

రాష్ట్రాభివృద్ధికి బీఆర్‌ఎస్ గుర్తు కారుకు ఓటేయాలని వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కోరారు. మంగళవారం కారేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. కారేపల్లిలో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ మాయమాటలు, మభ్యపుచ్చటం, కొనుగోలు చేయటం ఎల్లకాలం చెల్లవన్నారు. అభివృద్ధి చేశానని, ప్రజల వెన్నంటే ఉన్నానని తనకు ప్రజా ఆశీర్వాదం ఉందన్నారు. బీఆర్‌ఎస్‌ది సంక్షేమ ప్రభుత్వమని, కాంగ్రెస్‌ది ప్రజావ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఆత్మకమిటీ మాజీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, రైతు బంధు జిల్లా ఉన్నం వీరేందర్, నాయకులు జడల వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, గౌసుద్దీన్, హన్మకొండ రమేష్, గౌసుపాషా, చెవుల చందు, మనిగొండ నాగేశ్వరరావు, డేగల ఉపేందర్ పాల్గొన్నారు.



కేసీఆర్‌కు భద్రాచలంలో ఓటు అడిగే హక్కు లేదు

గులాబీ జెండా పట్టుకోవడానికి భద్రాచలం నాయకులు సిగ్గుపడాలి

- కారం పుల్లయ్య ఘాటు వ్యాఖ్యలు

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాక అడుగడుగున భద్రాద్రి వాసుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్న కేసీఆర్‌కి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, అదేవిధంగా ఎన్నికల ప్రచారం కోసం కూడా భద్రాచలం పాదం మోపని కేసీఆర్ నాయకత్వంలో నడిచేటువంటి గులాబీ జెండాను పట్టుకునేందుకు భద్రాచలం బీఆర్‌ఎస్ నాయకులు సిగ్గుపడాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య ఘాటుగా విమర్శించారు. పట్టణంలోని నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఓట్ల కోసం పర్యటిస్తున్న ముఖ్యమంత్రి భద్రాచలం నియోజకవర్గం రాకపోవటం దుర్మార్గమైన చర్యని అన్నారు. భద్రాచలం సీతారాముల కల్యాణానికి తలంబ్రాలు తీసుకురాకపోగా రామయ్య చిత్రపటానిసైతం తిరస్కరించడం కేసీఆర్ అహంకార వైఖరికి నిదర్శమని అభిప్రాయపడ్డారు. అడుగడుగునా భద్రాద్రి వాసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా భారత అధినేత వ్యవహరించడం ప్రజలు గుర్తించాలని ఈ ఎన్నికలలో భద్రాచలం నియోజవర్గం నుండి ఒక్క ఓటు కూడా వెయ్యకుండా భద్రాచలం ప్రజల చైతన్యాన్ని కేసీఆర్‌కి చూపించాలని పిలుపునిచ్చారు. అదే సందర్భంలో గత ఐదు సంవత్సరాలలో నుండి స్థానిక శాసనసభ్యులుగా ఉన్న పొద్దెం వీరయ్య పై వస్తున్న అవినీతి ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలని హితవు పలికారు. నియోజవర్గ అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయకుండా సంక్షేమ పథకాలలో అవినీతిగా పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీలకు ఒకేసారి తగిన బుద్ధి చెప్పే అవకాశం ఈనెల 30 తారీఖున ప్రజలకు వస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి ఎర్రజెండా పార్టీని అసెంబ్లీలో ఒక పంపాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.



పిట్టల అర్జున్‌ను అసెంబ్లీకి పంపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య

నవతెలంగాణ-ములకలపల్లి

నిత్యం ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించే ప్రజావాణిని వినిపించేవాడు పిట్టల అర్జున్‌ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రచార రథం జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే అర్జున్ గెలవాలని, రైతాంగ వ్యవసాయ కార్మిక అసంఘటిత రంగ కార్మికుల కోసం పోరాడే ఎర్రజెండా ప్రతినిధి గెలుపులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందు ఉండి సమస్యలను పరిష్కరించేది కమ్యూనిస్టులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు యం.జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు గౌరీ నాగేశ్వరరావు, ఆదినారాయణ, రవికుమార్, నిమ్మల మదు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ చారిత్రాత్మకం...

- సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- సమావేశంలో విప్ రేగా

నవతెలంగాణ-మణుగూరు



సీఎం కేసీఆర్ సభ చారిత్రాత్మకమని, ప్రజలు కని విని ఎరుగని రీతిలో జనం హాజరయ్యారని పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మంగళవారం మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికలలో భాగంగా సోమవారం పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ ఓ చారిత్రాత్మకమని అన్నారు. సభకు దాదాపుగా 70 వేల మంది హాజరయ్యారని అన్నారు. మరోసారి తనను గెలిపిస్తే ప్రజల ఆశీర్వాదం, సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రధాత కేసీఆర్‌నిస్వయంగా చూసి వారి అద్భుతమైన ప్రసంగాన్ని చెవులారా వినాలనే ఆసక్తితో అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారున్నారు. జనం కాలినడకన గుంపులు, గుంపులుగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో స్వచ్ఛందంగా సభ స్థలానికి వేలాదిమంది చేరుకున్నారని వివరించారు. యావత్ దేశం తెలంగాణ అభివృద్ధి వైపే చూసే విధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి బంగారు తెలంగాణగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ నెల 30 తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

- 30 కుటుంబాల చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇల్లందు



గత పదేండ్లుగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మండలంలోని మామిడి గుండాల గ్రామ పంచాయతీలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 30 కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి మంగళవారం వీరభద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు వారందరికీ పార్టీ కండువాలు కప్పి హరిప్రియ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలి అన్నారు. అభివృద్ధిని ప్రజలకు వివరించి ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీల కుట్రలను చిల్లర చేష్టలను తిప్పి కొట్టాలన్నారు. నియోజకవర్గంలో 40 నుంచి 50 ఏళ్లుగా ఎందరో నాయకులు పాలించారని, కానీ ఏ ఒక్క నాయకుడు కూడా చిత్తశుద్ధితో ప్రజలను పట్టించుకోలేదని హరిప్రియ నాయక్ పరోక్షంగా ప్రతిపక్షాలను విమర్శించారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు.


పోరాటాల కెరటం...ధర్మా

నేడు కొత్తగూడెం క్లబ్‌లో ధర్మా సంస్మరణ సభ

- తుదివరకూ పాటించిన నమ్మిన సిద్ధాంతాం
- జాతి జనుల కోసం పోరాటాలు
- బంజార పోరుబాట రథసారది

. గుగులోత్ ధర్మా

నవతెలంగాణ-కొత్తగూడెం



ఉమ్మడి రాష్ట్రంలో మొదటి సారిగా 1992లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మైదాన ప్రాంత గిరిజన సంఘం పాలేరు నియోజక వర్గం, కూసుమంచిలో 10వేల మందితో జరిగిన సదస్సు ఏర్పాటు చేసి, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా భూక్యా కృష్ణానాయక్, గుగులోత్ ధర్మా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జాతి జనుల కోసం అనేక పోరాటాలు చేశారు. 1996లో ఖమ్మం పెవిలియం మైదానంలో 25వేల మందతో చారిత్రాత్మకమైన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఖమ్మం-మధిర, పాలేరు ప్రాంతాల్లోని మైదాన ప్రాంత గిరిజనుల కోసం ఐటీడీఏ ఉప కార్యాలయన్ని ఖమ్మం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేయాలని, పక్కా భవనాన్ని నిర్మించాలని పోరాటాలు చేశారు. బయ్యారం నుండి ఇనుప ఖనిజం తరలిచుకు పోతుంటే ఆ సమస్యపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి బయ్యారం ఉక్కు-గిరిజనుల హక్కు అని ఉక్కు దీక్ష చేసిన ఘనత ఉంది.

పోడు సాగుపై పోరాటాలు...

పోడుపై హక్కులేని గిరిజనులకు పోరాడి సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. సింగరేణి కోయగూడెం ఓసీ-1, కోసం భూమి కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వక పోవడంతో నిర్వాసితులకు అన్యాయం జరిగింది. కేటీసీ-2 ఏర్పాటులో అలా కాకుండా భూమి కోల్పోయిన గిరిజనులను ఏకం చేసి 200 కుటుంబాలకు సుమారు రూ. 3 కోట్ల నష్ట పరిహారం ఇప్పించారు. సుజాతనగర్ మండలం గరిబ్‌పేట, చిట్టి రామవరం పోడు ప్రదేశంలో గత 60 సంవత్సరాలుగా పోడు కొట్టిన సాగుచేసుకుంటున్న వారి కోసం పోరాటం చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 22 మండలాలు, ఖమ్మం, వైరా, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు పట్టణాలలో తిరిగి వందలాది తండాలు చుట్టేసి 15 వందల కిలో మీటర్ల దూరం "బంజార పోరుబాట పాదయాత్ర" జయప్రదంగా నిర్వహించిన విజయ జ్ఞాపిక ఉంది. కొత్తగూడెం-సత్తుపల్లి రైల్వే లైన్ కింద మంగపేటలో రైతుల భూములు కోల్పోయారు. సమస్యపై దశల వారీ ఉద్యమాల ద్వారా సాగు రైతుల రాకపోకలకు రూ.3 కోట్లతో హై లెవల్ బ్రిడ్జి సాధించుకున్న ఘనత ఉంది. లక్ష్మీదేవిపల్లి-మంగపేట మధ్య గల ఎదుళ్లవాగుపై ఉన్న బిడ్జికి అను సంధానంగా రోడ్డు ఏర్పాటు పోరాటాల ఫలితమే

ధర్మ ఉద్యమాలు...

1985లో ఐటీఐ చేసి సింగరేణి ఉద్యోగం పొందారు. పార్టీకి ఆకర్షితులై సీపీఐ(ఎం) పార్టీలో చేరారు. జూలూరుపాడు జడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. 1989లో ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసే ఓడిపోయారు. 2000 సంవత్సరంలో ఖమ్మం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 1998 నుండి 2004 వరకు ఇల్లందు డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు. 500 తండాలో 1100 కిలోమీటర్లు యాత్ర నిర్వహించారు. గిరిజన సంఘానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం జిల్లా కార్యదర్శిగా పార్టీ కమిటీ సభ్యులుగా పనిచేశారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. 65 ఏండ్లు ఉన్నవారు పార్టీ పదవులు నిర్వహించరాదని నిబంధన ఉండడంతో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందారు.

సార్థ జీవి గుగులోత్ ధర్మా : కెహెచ్.ప్రసాద్, వ్యాసకర్త

2023 నవంబర్ 5వ తేదీన ఆయన 69వ ఏటా అస్తమించిన గుగులోతు ధర్మనాయక్ తన తుది శ్వాస వరకు తాను నమ్మిన ఆశయం కోసం కృషి చేశారు. విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, ఉద్యమ స్ఫూర్తితో ఆకర్షితుడై ఎత్తిన సీపీఐ(ఎం) జెండాను చివరి వరకు వీడలేదు. తన చివరి రోజులలో ఒకవైపు క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ తీవ్రమైన అనారోగ్యంతో ఉండి కూడా ప్రజా సమస్యలు ముఖ్యంగా పోడు భూముల సమస్య పరిష్కారం కోసం పోరాడిన గుగులోతు ధర్మ "స్వార్థజీవిగా" కాకుండా 'సార్థ జీవిగా' ధనజీవిగా చరిత్రలో నిలిచిపోతారు.

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య బోధించిన రాజకీయ తరగతులు, ఉపన్యాసాల నుండి స్ఫూర్తిని పొంది 1973లో విద్యార్థి సంఘంలో చేరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రీషన్ ట్రేడ్ పూర్తి చేసిన అనంతరం సింగరేణి కాలరీస్ సంస్థలో ఎలక్ట్రీషన్‌గా ఉద్యోగం పొందారు. ఉద్యోగిగా ఉంటే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉందని భావించి, సుఖంగా తన జీవితం సాగిపోయే అవకాశం ఉన్న ఉద్యోగాన్ని విడిచి పూర్తికాల ఉద్యమాలలో పనిచేయడం ప్రారంభించారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 1983లో ఇల్లెందు శాసనసభ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేశారు. 1999లో ఖమ్మం పార్లమెంటుకు పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. గుగులో ధర్మాను ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మెన్ చేయాలనే లక్ష్యంతో సీపీఐ(ఎం) ఆయనను జూలూరుపాడు మండలం జడ్పీటీసీగా పోటీలో నిలిపింది. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించినప్పటికీ, ఆనాడు ఏజెన్సీ- నాన్ ఏజన్సీ వివాదంపై కోర్టుకు వెళ్లడంతో జడ్పిటిసిగా ధర్మా ఎన్నికను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు.

2006వ సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 19 ఏజెన్సీ మండలాలు నాలుగు మునిసిపాలిటీలు 427 తండాలలో గుగులోతు ధర్మ నాయకత్వంలో మైదాన ప్రాంత గిరిజనుల సమస్యలపై 1045 కిలోమీటర్లు బంజారా పోరుబాట పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్ర ముగింపు సందర్భంగా కొత్తగూడెం-ఖమ్మం ప్రధాన రహదారి, తన స్వగ్రామం మంగపేట వెళ్లే రహదారికి స్వాగతం పలుకుతున్నట్లు ఒక 'ఆర్చ్'ని నిర్మించారు. ఒకవైపు క్యాన్సర్‌తో పోరాడుతూనే పోడు భూముల సమస్యల పరిష్కారం కోర్టులో పిటీషన్ వేశారు. ఈ విధంగా తుది శ్వాస వరకు అణగారిన, అట్టడుగు వర్గాల ప్రజల కోసం పరితపించిన ధర్మ నాయక్‌కు అరుణాంజలి.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | నవంబర్ 15-2023 www.navatelangana.com

పినపాక ఎవరి గడ్డా కాదు

- ధన అహంకార పార్టీలను ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం
- జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-పినపాక

పినపాక ఎవరి అడ్డా...ఎవరి గడ్డ కాదని అధికార బీఆర్ఎస్ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అడ్డా ఎక్కడ ఉందో ముందుగా తెలుసుకోని మాట్లాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న అధ్యక్షతన శాఖ సమావేశానికి కనకయ్య హాజరై మాట్లాడారు. మతతత్వ బీజేపీ పార్టీని ఓడించడమే కమ్యూనిస్టుల ముఖ్య లక్షమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు తమ అడ్డా అని చెప్పుకోవడం కాదని కమ్యూనిస్టులు ఇలాకాలో బూర్జువా పార్టీలకు స్థానం లేదన్నారు. మునుగోడులో అప్పటి పరిస్థితులను బట్టి బిజెపిని ఓడించడమే లక్ష్యంగా బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుందన్నారు. ఆరోజు ఆ నిర్ణయం తీసుకోకపోతే ప్రస్తుతం మతతత్వ పార్టీ బీజేపీ గెలిచి ఉండేదని దీంతో ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరిన నాయకులంతా దాంట్లోకి వెళ్లేవారు కాదా అంటూ ప్రశ్నించారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం పైన దృష్టి సారించి పార్టీని బలోపేతం చేశామని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) అమ్ముడుపోయే పార్టీ కాదని, ఎవడైనా ఆమాట అంటే వారి తాటతీస్తామన్నారు. ధన అహంకారుల మెడలు వంచి, కొమ్ములు విరిచి పోరాటం చేసే వీరులు కమ్యూనిస్టులన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలకులు ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నాయని, రాజ్యాంగ వ్యవస్థలను తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నాయని, ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నాయని, ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చి వేస్తుందని మండిపడ్డారు. మతతత్వ పార్టీలకు ఇక్కడ చోటు లేదన్నారు. బీజేపీని ఓడించటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మడిగు రమేష్, దుబ్బ గోవర్ధన్, శాఖ కార్యదర్శిలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలి

బూర్గంపాడు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలని, బీజేపీకి మద్దతునిచ్చే బీఆర్ఎస్‌ను, అధికారంలోకి వస్తామని కలలుకంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. పార్టీ జిల్లా కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పార్టీ మండల కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశం పాపినేని సరోజన అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ జిల్లా కమిటీ నిర్ణయం ప్రకటన వచ్చేదాకా పార్టీ మండల కమిటీ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు అభిమానులు పార్టీ నిర్ణయానికి ఉండాలని పార్టీ నిర్ణయాన్ని అమలు చేయాలని అన్నారు. పినపాక నియోజకవర్గం పరిధిలో పార్టీ నిర్ణయం ఒకటిగా ఉంటుందని, ఎవరికీ అనేది రాష్ట్ర కమిటీ కూడా నిర్ణయం తీసుకుంటుందని ఆ నిర్ణయాలు ప్రకటించేదాకా పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్.కె అబిదా, పాండవుల రామనాథం, రాయల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, కందుకూరి నాగేశ్వరావు, బర్ల తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రిలియంట్‌లో అంబరాన్నంటిన బాలల సంబరాలు

నవతెలంగాణ-బూర్గంపాడు



బూర్గంపాడు మండలంలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలలో మంగళవారం చాచా నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యా సంస్థల చైర్మెన్ బీఎస్ఆర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు గత మూడు రోజులుగా ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. దాదాపు 9 విభాగాలలో ఈ పోటీలను నిర్వహించారు. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా కోలాహలంతో ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కిడ్స్ వివిధ ఫ్యాన్సీగెటప్‌లతో నృత్యాలతో చూపురులను ఆకట్టుకునేలా ఎంతో ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బీఎస్ఆర్ మాట్లాడుతూ మన దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మ దినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకుంటూ ఉంటామని, పిల్లలంటే నెహ్రూకు ఎంతో అమితమైన ఇష్ట మని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా దేశాభివృద్ధికి దోహదపడేలా మీరందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మెన్ బీఎస్ఆర్, హెడ్ మిస్సెస్ స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ సమ్మక్క

నవతెలంగాణ-చర్ల



భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం గిరిజన పేదల ఐక్యత కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యని ఎమ్మెల్యేగా గెలిపించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని పెద్దిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, సీపీఐ(ఎం) నాయకురాలు కల్లూరి సమ్మక్క ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పుల్లయ్య గెలుపు కోసం పెద్దపల్లిలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేసే బీఆర్ఎస్ మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పార్టీ పోరాడుతుందని జీవో నెంబర్ మూడు పునరుద్ధరణ, ఏజెన్సీ డీఎస్సీ తదితర డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీసే శక్తివంతమైన ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చర్ల మండల అభివృద్ధి కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఏమీ చేయలేదని, హాస్పటల్ సమస్య పరిష్కారం కోసం డాక్టర్ల నియామకం కోసం సీపీఐ(ఎం) చేసిన పోరాటం గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస్, మండల కార్యదర్శి నరేష్ , మాజీ ఎంపీటీసీ సోది నారాయణ, పార్టీ నాయకులు కనితి రామారావు, మండల కమిటీ సభ్యురాలు తాటి నాగమణి, పార్టీ గ్రామ శాఖ నాయకురాలు చిలకమ్మా, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.





కాసమ్ షో రూమ్ కార్మికులు ఆందోళన

నవతెలంగాణ-పాల్వంచ

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న కాసమ్ షో రూమ్ ఓపెన్ చేసి నెల రోజులు కావస్తున్న అందులో పని చేసే కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో మంగళవారం షోరూమ్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. షాప్ యాజమాని ఇక్కడ స్థానికులకే 120 మందికి ఉపాధి కల్పించామని గొప్పలు చెప్పారు. కాసమ్ షో రూమ్ ఓపెన్ చేసి నెల రోజులు అయినా వాళ్లకు జీతం ఇవ్వకుండా 40 మంది కార్మికులను ఉద్యోగం నుండి తీసివేసినట్లు ప్రకటించడంతో జీతాలు ఇవ్వాలంటూ ఆందోళన చేపట్టారు.



పిట్టల అర్జునరావు ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-దమ్మపేట

అశ్వారావుపేట నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జునరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య ఈ ప్రచారాన్ని ప్రారంబించారు. ఈ ప్రచారంలో పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డాలక్ష్మినారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, రామకృష్ణ, పిట్టల స్రవంతి, సంఘం ధనలక్ష్మి, పిట్టల విజయలక్ష్మి, పిట్టలను లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాయిఎక్సలెంట్ స్కూల్‌లో బాలల దినోత్సవం

నవతెలంగాణ-జూలూరుపాడు



భారతదేశ మొట్ట మొదటి ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూలూరుపాడులోని సాయిఎక్సలెంట్ స్కూల్ నందు నిర్వహించిన వేడుకల్లో స్కూల్ కరెస్పాండెంట్ కేపీ, ప్రిన్సిపాల్ శారదదేవి, చీఫ్ గెస్ట్ హుస్సేన్ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. దేశానికి దిశ, దశ నిర్ధేశించేది బాలలే అన్నారు. విద్యతో పాటు క్రీడా రంగంలో కూడా విద్యార్థులు ముందుకు సాగి, విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. పాఠశాలల్లో బాలల దినోత్సవ సందర్భంగా ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్ అశోక్ కుమార్, శివకుమారి, అనిత, జమున, మోహన్ కుమార్, నబీనా, వీరు, సాహితి, రోజా, అరుణ, క్రిష్ణయ్య దుర్గాభవాని, సత్యవతి, స్పందన, నాగలక్ష్మి, భార్గవి, మానుదీప్, బాను, శాంతమ్మ, భారతమ్మ పాల్గొని స్కూల్ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే భవిష్యత్తు

- నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు

నవతెలంగాణ-అశ్వారావుపేట



పేద, మధ్య తరగతి ప్రజానీకానికి భవిష్యత్తు భరోసా కాంగ్రెస్ పాలనతో సాధ్యం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు అన్నారు. ఆయన నేతృత్వంలో మంగళవారం నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలోని పలు ఆవాసాలులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇళ్ళు నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనే అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కే పాషా, పేరాయిగూడెం మాజీ సర్పంచ్ కే.పి ఇబ్రహీం, తెలుగుదేశం నాయకులు కట్రం స్వామి దొర, సత్యవరపు బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

నవతెలంగాణ-అశ్వాపురం



బారాజల కర్మాగార నూతన జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన జగ్గాంరావును మంగళవారం ఎస్కేటి గ్రూప్ సంస్థల డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతనంగా బాధితులు స్వీకరించిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. కర్మాగార నిర్వాహన బాధితలలో సఫలీకృతుల అవ్వాలని, ఉద్యోగులతో మమేకమై విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఊరు వాడకి అండ ఎర్రజెండా

- భద్రాచలం పరిరక్షణ కోసం

కారం పుల్లయ్యని గెలిపించండి



నవతెలంగాణ-భద్రాచలం

ఊరు వాడకి ఎర్రజెండానే అండగా నిలుస్తుందని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలో కారం పుల్లయ్య గెలుపు కోరుతూ నివాస ప్రాంతాల జోన్ కమిటీల ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న ఏజే రమేష్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నంతకాలం భద్రాచలం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి గాంచిందని గుర్తు చేశారు. 2009వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సత్యవతి 2018లో గెలిచిన వీరయ్యలు భద్రాచలం అభివృద్ధికి అడ్డుగా నిలిచారని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించడంలో బీఆర్ఎస్ సర్కార్ వివక్షతను చూపిస్తుందని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి భద్రాచల సమగ్ర అభివృద్ధికి సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక, సున్నం గంగ, కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రోజ్జి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు తోపాటు శాఖ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కారం పుల్లయ్య విస్తృత ప్రచారం

దుమ్ముగూడెం ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆయన, సింగవరం, ఎస్ లక్ష్మీపురం, వైట్ నాగారం తూరుబాక, రామారావు పేట గ్రామాలలో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ప్రచారం కోసం వెళ్ళిన పుల్లయ్యకు గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలకడంతో పాటు పూలమాలలు వేసి నుదిటిన కుంకుమ దిద్ది ఆశీర్వదిస్తున్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి నన్ను గెలిపిస్తే అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా జీవితాంతం పేద బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, తూరుబాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ, నాయకులు కుమ్మరి కుంట్ల సాంబశివరావు, వర్ష చిన్నారావు, శ్రీను, బిల్ల ముత్యాలరావు, లక్ష్మి, రాంబాబు, చంటి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా గురజాల గోపి



నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గం ఎలక్షన్ కో ఆర్డినేటర్‌గా గురజాల గోపిని ఎన్నుకున్నారు. మంగళవారం మండలంలోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో మండల మైనారిటీ నాయకులు ఎండి.నూరుద్దీన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న గురజాల గోపి చేస్తున్న సేవా కార్యక్రమాలు, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తిని అదిష్టానం గుర్తించి నియోజకవర్గ ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని గోపి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పార్టీకి చేసిన సేవలు గుర్తించి నన్ను పినపాక కోఆర్డినేటర్‌గా నియమించుటకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరికి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యకి నాకు సహకరించిన మా మండల కమిటీ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా అందరిని కలుపుకొని పోయి పని చేస్తానని ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పులిపాటి పాపారావు, ఆఫీస్ ఇంచార్జ్ ఎండి షరీఫ్, మాలోత్ కిషన్ నాయక్, పింగళ మాదవరెడ్డి, యువ నాయకుడు కొరివి శేఖర్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు గౌతమి స్ఫూర్తి ఆర్థిక సాయం



నవతెలంగాణ-అశ్వాపురం

మండలంలోని చవిటిగూడెం గ్రామానికి చెందిన ఎం.సత్యనారాయణ, అశ్వాపురం ఎస్సీ కాలనీకి చెందిన మురికిపూడి యాన్నితలకు వైద్య ఖర్చుల నిమిత్తం మంగళవారం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీకి చెందిన గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వాహకులు చేరో పదివేల చొప్పున ఇద్దరికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యనిర్వాకుడు కే.సోమయ్య మాట్లాడుతూ వీరిద్దరూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో వారికి వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం చేయాలనే ఉద్దేశంతో తమ సంస్థ వారికి చేయూతనిచ్చిందన్నారు. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. నారాయణరాజు, ఏ. వెంకట్రావు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన అబ్జర్వర్



నవతెలంగాణ-బేకులపల్లి

బేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి చెక్ పోస్టును ఎన్నికల సంఘం అబ్జర్వర్ స్పాన్ సక్రు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసినట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అనంతరం సీఐ, ఎస్ఐ రమణారెడ్డి, చెక్ పోస్ట్ డ్యూటీ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ గురించి వివరించినట్లు తెలిపారు.



త్రివేణిలో బాలల దినోత్సవం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం త్రివేణి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కల్మషంలేని దేవుని స్వరూపులని, పువ్వులవలే వికసించాలని త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్రచౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, వైవి.సురేష్, వైస్ ప్రిన్సిపల్ సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెచ్చాని మర్యాదపూర్వకంగా కలిసిన వగ్గేల పూజ



నవతెలంగాణ-దమ్మపేట

మండలంలో సోమవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వగ్గేల పూజ మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, లక్ష్మీనరసయ్య, చిప్పనపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షునిగా అజ్మీరా వెంకన్న ఎన్నిక



నవతెలంగాణ-ఇల్లందు

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా అజ్మీరా వెంకన్నను ఎంపికైనట్టు జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ బహుజన సిద్ధాంతాన్ని ఆకర్షితులై, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కఠోర శ్రమను చూసి పార్టీ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ఇర్ప రవికుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో 85శాతం కంటే ఎక్కువ ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. ఈ జాతులను ఏకం చేసి రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్, నియోజకవర్గం ఇన్‌చార్జి సత్యనారాయణ దొర, జిల్లా కార్యదర్శులు కాంతారావు, శ్రీనివాసరావు, జిల్లా సీనియర్ నాయకులు గోపీనాథ్, శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేందుకు కళా ప్రదర్శనలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఈ నెల 30 జరగనున్న సాధారణ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశానుసారం కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో అశ్వారావుపేట మండలంలో మంగళవారం ఎంసీసీ నోడల్ అధికారి, ఎండిఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో కళాబృందం నాయకుడు పాగి వెంకన్న నేతృత్వంలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం వెంకటేశ్వర్‌రెడ్డి, సీసీలు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో బాలల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో బాలల దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బాలల దినోత్సవ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాసంస్థల వ్యవస్థాపకులైన మాగంటి సూర్యం మనవడు మాగంటి సూర్య చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాగంటి సూర్యం బాబు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక క్రీడా రంగంలో కూడా తగిన ప్రోత్సాహం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలతో పాటు సాంస్కృతిక క్రీడా పోటీలను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేశారు. కీర్తిశేషులు మాగంటి సూర్యం చిన్నారులతో అత్యంత ప్రేమతో మెలిగే వారిని బాలల దినోత్సవం అంటే ఆయనకి ఒక ముఖ్యమైన పండగలగా నిర్వహించే వారిని ఆయన ఆశయ స్ఫూర్తితో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఎప్పటికీ అవి కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబులతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా రేవా సతీష్ పాల్ రాజ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ భద్రాచలం రూరల్

భద్రాచలం ఏజెన్సీతో పాటు రాష్ట్రంలోని అనేక వెనకబడ్డ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య, వైద్యం మౌలిక సదుపాయాలను అందించిన డాక్టర్ రేవా సతీష్ పాల్ రాజ్ 80వ జయంతి వేడుకలను ఎటపాక మండలంలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కాలేజీ ఆవర ణలో నెలకొల్పబడిన పాల్ రాజ్ విగ్రహా నికి పూలమాలలు వేసి కాలేజీ బృందం నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా పాల్ రాజ్ మనవడు రాజశేఖర్ మాట్లా డుతూ ఏజెన్సీలో ఎంతోమంది విద్యార్థు లను ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత సతీష్ పాల్ రాజుకే దక్కుతుందని కొని యాడారు. సామాజిక సంఘ సేవకుడిగా విద్యావేత్తగా వేంసూర్ శాసనసభ్యులుగా తన జీవితాన్ని మొత్తం ప్రజాసేవకే అంకి తం ఇచ్చారని గుర్తు చేశారు. రేవా సతీష్ పాల్ రాజ్ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో వేం సూర్ ప్రాంతంలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు రేవా సతీష్ పాల్ రాజ్ ని మరువరని అన్నారు. ఏజెన్సీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలను ఆయన స్ఫూర్తితో మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం రేవా సతీష్ పాల్ రాజ్ కుమార్తె వరలక్ష్మి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.



నన్ను, రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు కేసీఆర్ కుట్రలు

- పదవులు ఉన్నా లేకున్నా మీ మధ్యనే ఉన్నా
- అవకాశం ఇచ్చి చూడండి పాలేరును అభివృద్ధి చేస్తా
- తిరుమలాయపాలెంలో పొంగులేటి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

వచ్చే ఎన్నికల్లో నన్ను, రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు కేసీఆర్ సర్వశక్తులు ఒడ్డుతున్నాడని, కోట్లాది రూపాయలు పంపి ఓట్లు కొనే కార్యక్రమానికి తెరలేపారని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం, కొక్కిరేణి, యర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్ల చెర్వు, దమ్మాయిగూడెం గ్రామాల్లో పొంగులేటి మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను ఓడించేందుకు కందాళ ఉపేందర్‌రెడ్డికి కేసీఆర్ రూ.200 కోట్లు పంపించాడని ఆరోపించారు. ఆ డబ్బులు తీసుకొని హస్తం గుర్తుకు ఓటేయండి అని కోరారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే మీ శ్రీనన్న కావాలో... పదవి ఉండి కూడా ఏమీ చేయలేని వారు కావాలా మీరే నిర్ణయించుకుని ఓటేయాలని కోరారు. కొంతమంది నాయకులు తిరుమలాయపాలెం మండలాన్ని దత్తత తీసుకోవాలని కోరుతున్నారని... కానీ మీ అందరికీ మాట ఇస్తున్నా ఒక్క తిరుమలాయపాలెం కాదు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలను దత్తత తీసుకుని అభివృద్ధిలో ప్రథమస్థానంలో ఉంచుతానని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ యర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షుడు బెల్లం రాము, మాజీ ఎంపీటీసీ పాలకుర్తి వీరభద్రం, వైఎస్సార్ టీపీ నుంచి నర్సింహారావు, కొత్త బాలాజీ తదితరులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, రామసహాయం నరేష్‌రెడ్డి. పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, ఎంపీటీసీలు అంబేద్కర్, చుంచు వెంకటేశ్వర్లు, సైపుద్దీన్, బత్తుల రవికుమార్, కర్నాటి రాజేంద్ర ప్రసాద్ సీపీఐ మండల బాధ్యులు బత్తుల రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.



సంక్రాంతిలోగా 'దళితబంధు' అందించి రుణం తీర్చుకుంటా

- లేకుంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లడగం
- కిష్టారం నుంచే దళితబంధుకు శ్రీకారం
- సింగరేణి నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం
- సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-సత్తుపల్లి

రాజకీయాలకు అతీతంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి సంక్రాంతిలోగా దళితబంధును అందించి రుణం తీర్చుకుంటానని, లేకుంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లడగమని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. మంగళవారం సండ్ర తన ఎన్నికల ప్రచారాన్ని సత్తుపల్లి మండలం కిష్టారం నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి చెరుకుపల్లి, యాతాలకుంట, రేగళ్లపాడు, బుగ్గపాడు, బాచారం, రుద్రాక్షపల్లి, కాకర్లపల్లి గ్రామాల మీదుగా ఎన్నికల ప్రచారం సాగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రచార సభల్లో సండ్ర మాట్లాడారు. సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం ప్రజల సమస్యల పరిష్కారానికి బాధ్యతను తీసుకుంటానన్నారు. తెలంగాణ ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే అనేక ప్రజారంజక సంక్షేమాభివృద్ధి పథకాలను తీసుకొచ్చారన్నారు. 55 యేండ్లు పాలన సాగించిన కాంగ్రెస్ ఇప్పుడమలవుతున్న పథకాలను తీసుకురావాలనే సోయి ఎందుకు రాలేదన్నారు.

చివరి వరకు టీడీపీలోనే ఉన్నా... అందరూ వెళ్లాకే ప్రాంత అభివృద్ధి కోసం తప్పనిసరై

ముందుగా టీడీపీలోకి వెళ్లింది వారేనని, టీడీపీని కాపాడుకొనేందుకు చివరి వరకు కొనసాగింది నేనేనని సండ్ర అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం టీడీపీని వీడక తప్పలేదన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో రూ. వెయ్యి కోట్లకు పైగా అభివృద్ధి కేసీఆర్, కేటీఆర్ సహకారంతో జరిగిందన్నారు. టీడీపీని నడిసంద్రాన వదిలిపోయిన నాయకులే ఇప్పుడు ఓట్ల రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని టీడీపీ శ్రేణులు కూడా మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కూసంపూడి రామారావు, కిష్టారం సొసైటీ అధ్యక్షులు మామిళ్లపల్లి కృష్ణయ్య, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పాలకుర్తి సునీతారాజు, మోదుగు పుల్లారావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాయితీపరులకు పట్టం కట్టండి

- జెండాలు మార్చే వారిని ఓడించండి
- సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయమని పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తమ్మినేని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని గుదిమళ్ళ, నడిమితండా, వెంకటగిరి, చిన్న వెంకటగిరి, ఎస్సీ, బీసీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, కోట నారాయణపురం, గుర్రాలపాడు, వరంగల్ క్రాస్ రోడ్, పెద్దతండా, ఆర్టీసీ కాలనీ, జలగంనగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల తమ్మినేని మాట్లాడారు.పేద ప్రజల తరుపున మాట్లాడే వారిని చట్టసభలకు పంపించాలని ప్రజలను కోరారు.గతంలో తాను పార్లమెంట్, అసెంబ్లీ సభ్యుడిగా పని చేశానని, చట్టసభల్లో పేదల గొంతును వినిపించేందుకే కృషి చేశానన్నారు. పాలేరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నోట్ల కట్టలతో ఓట్లు కొనేందుకు వస్తున్నారని, ఆ డబ్బులు తీసుకొని నిజాయితీపరులకు పట్టం కట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తాను 50 ఏళ్ల నుంచి ఒకే పార్టీలో ఉన్నానని, మిగిలిన జీవితాంతం కూడా సీపీఎంలోనే ఉంటానని తెలిపారు. జెండాలు మార్చే వారికి ఓట్లు వేయొద్దని, అలాంటి వారిని ఓడించాలని ప్రజలను కోరారు. గుదిమళ్ళ గ్రామంలో పటేల్ నాసరయ్య, జాటోత్ నాగేశ్వరరావులు, సుమారు 15 కుటుంబాల వారు సిపిఎంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. కార్యక్రమంలో పాలేరు సీపీఎం ఇంచార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, మండల ఇంచార్జ్ ఉరడీ సుదర్శన్‌రెడ్డి, మండల నాయకులు పి.సంగయ్య, పి.మోహన్‌రావు, తోట పెద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాద్‌రావు, సాల్వే ముత్తయ్య, శానం వీరబాబు, జింక బాలరాజు, దగ్గుబాటి వైకుంఠం, దొడ్డ వెంకటప్పయ్య, నారాయణ, ఐద్వా మండల కార్యదర్శి పెండ్యాల సుమతీ, సిపిఎం సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య, జాలారు సంగయ్య, దుండిగల నాగయ్య, పొన్నం వెంకట రమణ, కారుమంచి గురవయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

పాలేరులో ఓటు అడిగే హక్కు కమ్యూనిస్టుపార్టీకే ఉంది

తిరుమలాయపాలెం : ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ఎంతోమంది డబ్బులు కట్టలతో ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు వస్తున్నారని, పాలేరులో బడా కాంట్రాక్టర్లు ఇద్దరు పోటీ పడుతున్నారని, తరచూ పార్టీలు మారే వారికి ఓటు అడిగే హక్కు లేదని, పాలేరులో ఓటు అడిగే హక్కు ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల పరిధిలోని మేడిదపల్లి, పిండిప్రోలు, పాపాయిగూడెం, వెదలచెరువు, తిరుమలాయపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల సంక్షేమ కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులను ఎన్నుకోవాలని, డబ్బుల కట్టలతో కాంట్రాక్టర్ల పేర్లతో ప్రజాధనాన్ని దోచుకోవడానికి వస్తున్న అభ్యర్థుల్ని ఓడించాలని అన్నారు. దేశ చరిత్రలో పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసింది కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. ప్రజల సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడేది కమ్యూనిస్టు పార్టీలే అని ఆయన అన్నారు. అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించి...తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలేరు డివిజన్ ఇంచార్జి బండి రమేస్, సీనియర్ నాయకులు జియావుద్దీన్, పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కే జియవుద్దీన్, మండల కార్యవర్గ సభ్యులు అంగిరేకుల నరసయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, వెంకటరావు, పద్మనాభుల సుధాకర్, కొత్తపల్లి వెంకన్న, నాగటి సురేష్, పల్లి నాగన్న, మోటపోతుల శ్రీను, అన్న భక్తుల సత్తిబాబు, దాసరి మహేందర్, పప్పుల ప్రసాద్, దొండేటి నిర్మల్ రావు, పిట్టల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

నవతెలంగాణ-ముదిగొండ



మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ప్రజలను కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో దఫా మండల పరిధిలో వల్లాపురం, అమ్మపేట, వనంవారికిష్టాపురం, ముత్తారం, పండేగుపల్లి, ఖానాపురం, న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం లింగాల ప్రచారం విస్తృతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అండగా నిలబడి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి ప్రజలకు దూరంగా హైదరాబాదులో ఉంటూ ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. స్థానికంగా ఉన్న తనను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ రూపురేఖలను మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన కొండబాల కోటేశ్వరరావు, మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు సంబాని చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పిటిసి సభ్యులు పసుపులేటి దుర్గవెంకట్, నాయకులు నారపొంగు కిరణ్ కుమార్, ఆడపా నాగేందర్, బంక మల్లయ్య, పచ్చా సీతారామయ్య, పాము సిల్వరాజు, పండ్రేగుపల్లి, ఖానాపురం, వెంకటాపురం, వల్లాపురం, ముదిగొండ గ్రామ సర్పంచు పాల్గొన్నారు.

మనసున్న కందాళను గెలిపించాలి

- పాలేరు నియోజకవర్గ బూత్ స్థాయి కమిటీ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు
- బోరున ఏడ్చిన ఎమ్మెల్యే కందాళ

నవతెలంగాణ-కూసుమంచి

కందాళ ఉపేందర్‌రెడ్డి లాంటి మంచి మనసున్న మనుషులు చాలా అరుదుగా ఉంటారని, ఇలాంటి వ్యక్తిని తప్పకుండా గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పాలేరు గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన బూత్ లెవల్ సమీక్షా సమావేశంలో కందాళ ఉపేందర్ రెడ్డితో కలిసి ఎంపీ నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఇంటికి పార్టీలకతీతంగా ఏదో ఒక లబ్ది చేకూరిందని చెప్పారు. కేసీఆర్‌కు అండగా ఉండి ఉపేందర్ రెడ్డి గెలువునకు కట్టుబడి పని చేయాలని నామ నాగేశ్వర రావు తెలిపారు. ఉపేందర్ రెడ్డి అపర ధానకర్ణుడిలా అందరికీ సాయం చేశారని, వారంతా మంచి మెజార్టీతో గెలిపించి, మళ్లీ అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. కందాళ గెలిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.



బోరున ఏడ్చిన ఎమ్మెల్యే కందాళ

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. మంగళవారం పాలేరు గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎంపీ నామ నాగేశ్వరరావుతో కలిసి బూత్ స్థాయి కార్యకర్తల మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారిగా బోరున విలపించారు. పక్కనే ఉన్న ఎంపీ నామ నాగేశ్వరరావు, డీసీసీబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పలువురు నాయకులు, సముదాయించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జైకందాళ అంటూ నినాదాలు చేశారు. కందాళకు మేము అండగా ఉన్నామని, భారీ మెజార్టీతో గెలిపించుకు తీరుతామని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, ఆత్మ కమిటీ ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, జీవన్, మల్లీడు వెంకన్న, మండల అధ్యక్షుడు వేములు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ

- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో "ఫ్లాగ్ మార్చ్"

నవతెలంగాణ-కొత్తగూడెం



ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ వినీత్.జి కోరారు. మంగళవారం రాత్రి కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో "ఫ్లాగ్ మార్చ్" నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్పీ పాల్గొని, మాట్లాడారు. ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్‌నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్‌లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాలు ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనాధ పిల్లల ఆశ్రమానికి గ్యాస్ స్టవ్ వితరణ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచల పట్టణం జగదీష్ కాలనీలో గల కారుణ్య అనాధ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి చేతుల మీదుగా రూ.5000 విలువగల గ్యాస్ స్టవ్‌ను వితరణ ఇచ్చారు. అలాగే ఆశ్రమంలో ఎంఎల్‌టీ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని శాంతి, ఎగ్జామ్ ఫీజు కోసం రూ.1500 అందజేశారు. దీనికి సహకరించిన ట్రస్టు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీకాంత్, నవీన్, చందు, సర్వేశ్, అఖిల, లలిత, శ్రీవిద్య చైతన్య, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాములు

నవతెలంగాణ-మణుగూరు



ఉమ్మడి రామంజవరం గ్రామపంచాయతీ, పగిడేరు పంచాయతీ పరిధిలో అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కామ్రేడ్ పులి సోమ నరసయ్య పాత్ర మరువలేనిదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోశాల రాములు అన్నారు. మంగళవారం సోమనరసయ్య 6వ వర్ధంతి పగిడేరు పంచాయతీ గొల్ల కొత్తూరులో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాములు ఆమాట్లాడారు. ఫారెస్ట్ అధికారులు అనేక నిర్బంధాలు విధించినప్పటికీ రామనుజవారం నుండి గొల్ల కొత్తూరు రహదారిని సాధించడంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు. బీఎస్పీ పినపాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పోరాటాల పురటిగడ్డ పగిడేరులో నరసయ్య ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు, ఉత్పతల నరసింహారావు, మండల కమిటీ సభ్యులు మడి నరసింహారావు, పద్మ నరసింహారావు, కుంజా నరసింహారావు, ఉప్పలయ్య, కొమరయ్య, సోమక్క, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-దమ్మపేట



మండలంలోని మొండివర్రే గ్రామంలో పోలిమెట్ల రవి ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భద్రరావు, తదితరులు ఉన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం : ఎంపీఓ

నవతెలంగాణ-పినపాక



చేపల పెంపకానికి అనువైన సమయమని, మత్స్యకారుల సంక్షేమానికి మత్స్యశాఖ కృషి చేస్తుందని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో గల చెరువులో ఎంపీఓ చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను, సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, సొసైటీ సభ్యులు, సెక్రటరీలు పాల్గొన్నారు.



ఆశీర్వదించండి...అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం

నవతెలంగాణ-బూర్గంపాడు

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పినపాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సారపాకలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సహాయ సహకరాలు అందించి గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం మసీదు రోడ్లో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఎన్నికల కార్యలయాన్ని పాయం ప్రారంభించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ సీపీఐ, టీడీపీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాయం గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేసి అత్యధిక మెజారిటీతో గెలి పించాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, వివిధ పార్టీల నాయకులు ముప్పా వెంకటేశ్వర రావు, మారం వెంకటేశ్వ రెడ్డి, కన్నెదారి రమేష్, పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి. నలజాల సత్యనారాయణ, కైపు లక్ష్మీనారా యణ రెడ్డి, బత్తుల రామ కొండారెడ్డి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

చేను పనికి ట్రాక్టర్ పై వెళ్తున్న గిరిజన మహిళ, గొత్తికోయ యువతికి తీవ్ర గాయాలైన ఘటన ఆళ్ళపల్లి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ముత్తాపురం గ్రామానికి చెందిన పాయం స్వరూప సొంత చేను పనికి కూలీకి అదే గ్రామంలోని బాసోల్ల గుంపుకు చెందిన మడకం దేవిని తీసుకుని ట్రాక్టర్ పై కూర్చుని వెళ్తున్న క్రమంలో మార్శెల వాగు మూల మలుపు వద్ద పట్టు తప్పడంతో ట్రాక్టర్ పై నుంచి స్వరూప, దేవి రోడ్డు పై పడ్డారు.

ఈ ప్రమాదంలో మడకం దేవి తలకు, మెడ, బుజం భాగంలో.. పాయం స్వరూప కాలు విరిగి, తలకు తీవ్రంగా గాయాలయ్యాయని వైద్యులు అర్వపల్లి రేవంత్ తెలిపారు. క్షతగాత్రులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి వైద్యాధికారి రిఫర్ చేశారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పినపాక



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగానే సాగింది. ఈ సర్వసభ సమావేశానికి చాలామంది సర్పంచులు హాజరు కాలేదు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కొంతమంది ప్రజాప్రతితులు హాజరు కాకపోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న కారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు శేఖర్, సత్యం, ఉమాదేవి, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మండల పరిధిలోని గుంపెన గ్రామంలో గల ప్రాథమిక సాహకార వ్యవసాయ సంఘం నందు సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల్లో భాగంగా జెండా అవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70వ సహకార వారోత్సవాలు ఆరు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని రైతులకు వ్యవసాయ రుణాలు, మందు కట్టలు, విత్తనాలు ఎన్నో సౌకర్యాలు సహకార సంఘం ద్వారా అందిచనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాములు, సురేందర్, వేణు, నాని రైతులు పాల్గొన్నారు.



అమెరికాలో అంబరాన్నంటిన తెలుగోరి దీపావళి సంబురాలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడ రా నీ జాతి నిండు గౌరవమును అన్న నాటి మన జాతి నేతల మాటలను తూచా తప్పక పాటిస్తున్నారు మన నేటి అమెరికాలోని ప్రవాస తెలుగువారు. స్థానికంగా నాగరికులు ఐనా ఎందరో తరతరాలుగా వస్తున్న ఎన్నో సంప్రదాయాలను, సంస్కృతిలను సైతం పట్టించుకోని ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలో స్థిరపడిన మన తెలుగు వారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రా, రాయల సీమ ప్రాంతాలకు చెందిన మన కుటుంబాలు అక్కడ దీపావళి భక్తిప్రపత్తులతో నిర్వహిస్తున్నారు. అమెరికా కాలిఫోర్నియాలో ఉంటున్న పలు కుటుంబాలు మన గణేష్ నవరాత్రులు, విజయదశమి, దీపావళి వంటి పర్వదినాలను ఇలా సమూహంగా నిర్వహించడంతో పాటు అమెరికన్లను ఆహ్వానించడం పరిపాటిగా మారిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా, కుక్కునూరు మండలం ఉప్పేరుకు చెందిన గంజి చక్రధర్ హర్షం వ్యక్తం చేసారు.

సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్స్, షూస్ అందజేత

నవతెలంగాణ-బూర్గంపాడు

మండల కేంద్రంలోగల ప్రభుత్వ ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం ఏఎస్ఐ వై.వి.వి.సత్యనారాయణ యూనిఫామ్స్, షూస్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ శైలేందర్ చేతుల మీదుగా వితరణగా అందజేశారు. ఆయన ఎన్నో ధార్మిక కార్యక్రమాలలో, దేవాలయాలకు, పాఠశాలల్లో విద్యార్థులకు, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించే మంచి మనసున్న ఆయనను మండల ప్రజలు అభినందిస్తున్నారు.



బాలల దినోత్సవం

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

బాలల దినోత్సవం సందర్భంగా పలువురు చిన్నారులు రోజు పాఠాలు చెప్పే గురువులు ముందు తోటి విద్యార్థులుకు పాఠాలు బోధించి ఎంతో సంతోషంగా పిల్లల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉత్తమ బోధన చేసిన పిల్లలకి గురువులతో బహుమతులు తీసుకొని ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. రాజపురం గ్రామంలో గల శ్రీ చైతన్య విద్యాలయంలో ప్రిన్సిపాల్ వెంకట కృష్ణారెడ్డి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిని, రామయ్య లక్ష్మి, ఫాహిమ సుల్తాన్, కరుణ, అనుపమ, శిల్ప, మారేశ్వరావు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండల కేంద్రం చంద్రుగొండలోని ప్రతిభ విద్యాలయంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ, స్వాతంత్ర ఉద్యమ నాయకులు వేశాధారణలతో ఆకట్టుకున్నారు. పిల్లలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం కరస్పాండెంట్ యండీ ఖాజాహుసేన్, ఇన్‌చార్జ్ ఎస్కే పర్వీన్, ఉపాధ్యాయులు తాతారావు. షబాన పాల్గొన్నారు.

30 లీటర్ల నాటు సారాయి పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 30 లీటర్ల నాటు సారాయిని దుమ్ముగూడెం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ఎస్సై కేశవరావు, స్టేషన్ సిబ్బంది కలిసి నర్సాపురం గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ మీద వస్తూ పోలీసు వారిని చూసి కంగారు పడుతూ కనిపించారు. వారిని విచారించగా గుండివారిగుడెం గ్రామం కు చెందిన మలోత్ రామపతి, బొడ రాంబాబుగా తెలిపారు. ఇట్టి నాటు సారాయిని చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నామని చెప్పగా వారి వద్ద నుండి నాటు సారాయిని, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని, అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని స్టేషన్ తీసుకువచ్చారు. ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్టాండడేషన్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

- సీఐటీయూ, జెబిసిసిఐ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద

నవతెలంగాణ-కొత్తగూడెం



ఢిల్లీలో మంగళవారం జరిగిన స్టాండడేషన్ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారని సింగరేణ కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), జెబిసిసిఐ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ప్రకటనలో తెలిపారు. కార్మికుల ఎల్‌టిసి, ఎల్ఎల్‌టిసి (7.0),ఫెటర్నిటీ లీవ్ (6.9), స్టడీ లీవ్(6.10), ఎంఎంసి (9.5.0), ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ (5.2.4) తదితర అగ్రిమెంటు ఆయన అంశాలపై సర్క్యూలర్ వెంటనే జారీ చేయటానికి ఒప్పుకున్నారని తెలిపారు. కేడర్ స్కీంల కొరకు టెక్నికల్ సబ్ కమిటీని, కాంటాక్ట్ కార్మికుల హైపర్ కమిటీ వేతనాలు, రిటైర్డ్ (దిగిపోయిన) కార్మికుల సిపిఆర్ఎంఎస్, డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ విషయంలో పెండింగ్ అంశాలు, వివిధ కంపెనీలలో మిగిలిపోయిన క్వార్టర్ల అంశాలపై విషయాలన్నింటిపై ఒక్కొక్క దానికి ఒక్కొక్కటి చొప్పున సపరేటుగా జాయింట్ కమిటీలువేసి యూనియన్లకు ఒక్కొక్కరు చొప్పున పర్మనెంట్ సభ్యులు, ఆల్టర్నేటివ్ సభ్యులతో సమావేశాలు నిర్వహించటానికి అంగీకరించి నట్లు, ఈ స్టాండడేషన్ కమిటీలో సిఐటియు తరపున పాల్గొన్న డి.డి.రామానందం తెలియజేసినట్లు మందా నరసింహారావు తెలిపారు.

శ్రీరాగా ప్లే అండ్ హై స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం, మేదర్ బస్తిలోని శ్రీ రాగా స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని, ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్వేపల్లి రాధాకృష్ణన్‌ల చిత్ర పటాలకు శ్రీరాగా ప్లే అండ్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్, స్కూల్ డైరెక్టర్ కవితలు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని పారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 10వ తరగతి కిషోర్, నవదీప్, ఆసిఫ్ విద్యార్థుల "గురుకులవాసం"అను తెలుగు నాటిక, 6 వతరగతి విద్యార్థుల ఎల్లమ్మ తల్లీ పాటకు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిల్డ్రన్స్ డే సందర్భంగా స్కూల్ లో విద్యార్థులకు ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ఉపన్యాసంలలో పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, సంధ్య, యాస్మిన్, మాధవి, శ్రీధర్, ప్రభాకర్, శ్రీలత, నౌషిన్ జోహారా, సురేష్, ఇమ్రాన్, సాయి పూజిత, నాగమణి, శ్రీలత సంధ్యారాణి, హసీన, విద్యార్థులు పాల్గొన్నారు.

కోయగూడెంలో పర్యటించిన డైరెక్టర్

నవతెలంగాణ-టేకులపల్లి

కోయగూడెం సింగరేణి ఓసీలో సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి మంగళవారం ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపరితల గని పని స్థలాలను వ్యూ పాయింట్ సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, యంత్రాల పని గంటలను పెంచాలని, బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో ఎటువంటి అవరోధాలు ఎదురవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష్యాన్ని అధికారులు, ఉద్యోగులు సమిష్టి కషితో సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, మేనేజర్ సత్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ శివశంకర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కలలు కనండి... వాటి సాధనకు కృషి చేయండి

- ఎస్ఎఫ్ఎస్ బాలల దినోత్సవ వేడుకల్లో డా.గుండాల ధాత్రి

నవతెలంగాణ-ఖమ్మం

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు విద్యార్థులు జీవితంలో రాణించేందుకు కలలు కంటు వాటి సాధనకు కృషి చేయాలని ఖమ్మం ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ గుండాల ధాత్రి సూచించారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఆమె మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బొంతు ప్రసాద్, చర్చ్ ఫాదర్ ఆంటోనీ, జర్నలిస్ట్ ఎస్. కె. జానీ పాషా, ఆర్జెసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

'సత్తుపల్లి' అభివృద్ధికి కృషి చేస్తా

- డాక్టర్ మట్టా రాగమయి

నవతెలంగాణ-తల్లాడ

సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టారాగమయి విజ్ఞప్తి చేశారు. రంగం బంజారా, మల్చూర్ తండా, నూతనకల్ మిట్టపల్లి, పాత మిటపల్లి, రామానుజవరం పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. హస్తం గుర్తుపై ఓట్లు వేసి తనను అత్యధిక ఓట్లతో గెలిపించాలని అభ్యర్థించారు. బిఆర్ఎస్ ఎన్నికల ముందు చేసిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మిట్టపల్లి సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ముడ్వాదుర్గమ్మ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, జక్కంపూడి కృష్ణమూర్తి, దొండేటి వీరారెడ్డి, కొమ్మినేని ప్రభాకర్ రావు, కటిక కిరణ్, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, కేతినేని హరీష్, కూచిపూడి వెంకటేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు జారీకి షెడ్యూల్

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా



నవతెలంగాణ-పాల్వంచ

ఓటరు స్లిప్పులు జారీకి షెడ్యూల్ రూపొందించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం హైదరాబాద్ ఎన్నికల కార్యాలయం నుండి అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్ కాస్టింగ్ ఓటర్ స్లిప్పులు పంపిణీ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ 512 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 16, 17, 18 ఓటర్లు స్లిప్పులు పంపిణీ చేపట్టేందుకు నియోజకవర్గాల వారీగా షెడ్యూల్ తయారుచేసినట్టు చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ప్రజల ఫిర్యాదు చేసేందుకు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ స్లిప్పులు పంపిణీ ప్రక్రియ పర్యవక్షణకు ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి సులోచన రాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దార ప్రసాద్, రంగాప్రసాద్, ఈడీఎం విజయ సారధి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిడ్జ్‌లో బాలల సంబురం

- ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ చిన్నారుల వేషధారణలు, నృత్యాలు
- ఓటు హక్కుపై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు సంబురంగా నిర్వహి ంచారు. తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పాఠశాల చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో ఫాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్నారు. చంద్రయాన్-3, చాచా నెహ్రూ, అంబేద్కర్, వివేకానంద,ఇస్రో సైంటిస్ట్, డాక్టర్, అల్లూరి సీతారామరాజు, శివాజీ, పోలీస్, ఆర్మీ జవాన్, యమధర్మరాజు, వ్యోమగామి, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, రైతే రాజు, పర్యావరణాన్ని కాపాడటం, శ్రీకష్ణుడు, సత్యభామ, నర్స్, విక్రమ్ ల్యాండర్, సెల్ఫోన్ , కలెక్టర్, భార్యతో వాదించిన భర్త, తదితర వేషధారణలతో చిన్నారులు అందరినీ అబ్బురపరిచారు. ఓటు విలువను తెలియజేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిదని వివరించారు. వ్యాసరచన, నృత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ బాలల కోసం ప్రత్యేకంగా నవంబర్ 14న చాచా నెహ్రు జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధిరలో ముమ్మరంగా సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర

పట్టణం, దెందుకూరు గ్రామంలో సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ని గెలిపించాలని పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ జోన్ కన్వీనర్, మధిర పట్టణ కమిటీ సభ్యులు తేలప్రోలు రాధాకృష్ణ, మద్దాల ప్రభాకర్, విల్సన్, రామ తులసమ్మ, నోముల మల్లా చారి, ఆది వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, చందు, సురి పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజవర్గ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గెలుపు కోసం వారి తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం నగరంలోని పలు డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నినాదంతో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తొలిత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె.వసీం తుమ్మల యుగంధర్ డివిజన్‌కి వచ్చినందుకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ ఇమామ్, మడూరి సైదారావు, షేక్ జానీమియా, ఫయాజ్, గౌస్ పాషా, రంజాన్, సయ్యద్ అహ్మద్, సయ్యద్ వాజిద్, షేక్.అబ్దుల్, రెహమాన్, తాజుద్దీన్, ఖాదర్, ఇబ్రహీం, ఖాజా, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై దురుసు ప్రవర్తించిన వ్యక్తులు అరెస్టు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

పోలీస్ కానిస్టేబుల్ పై కొందరు వ్యక్తులు దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులను అరెస్ట్ చేసి కష్టడికి పంపిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సబ్ ఇన్స్పెక్టర్ షాహిన తెలిపిన వివరాల ప్రకారం గత నెల 25వ తేదీన రాత్రి సుమారు 11:30 నిమిషాలు సమయంలో అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారు శివాలయం దగ్గర కొంత మంది వ్యక్తులు మద్యం సేవించి రెండు గ్రూపులుగా గొడవ పడుతూ ఉండటంతో 100 ద్వారా సమాచారం రావడంతో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ టి.గోపాల కృష్ణ, యల్.సర్వేశ్వరావు గొడవ జరిగే ప్రాంతానికి వెళ్లగా అక్కడ వున్న వ్యక్తులు మేము లోకల్ అంటూ మీరెంటి మాకు చెప్పేది అని డ్యూటీలో వున్న కానిస్టేబుల్స్ పై దురుసుగా ప్రవర్తించారని కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు 9 మందింపై కేసు నమోదు చేసి వారిని మంగళవారం కొత్త గూడెం కోర్టుకు పంపగా వారిని కోర్టు జ్యూడిసియల్ కస్టడీకి పంపారు.

'కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో ఎవరూ చేరలేదు'

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోనే ఆళ్ళపాడు గ్రామంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో ఎవరూ చేరలేదని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ రాములు మంగళవారం విలేకరులకు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వారికే కొత్తగా కండువాలు కప్పుతూ కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. అందులో ఒక వ్యక్తికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉండేదని, వెంకయ్య గత నెలలో పార్టీకి రాజీనామా చేశాడని తెలిపారు. ఆ రోజు నుంచి మా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారన్నారు. మిగతా ఇద్దరికి అసలు కాంగ్రెస్ కాదన్నారు. వారు ఎన్నో రోజుల నుంచి బీఆర్ఎస్ పార్టీలోనే తిరుగుతా ఉన్నారన్నారు.



కాంగ్రెస్‌లోకి డిప్యూటీ మేయర్ దంపతులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

15 రోజులు పాటు కష్టపడి అవినీతి, దుర్మార్గపు పాలనను పారదోలాలని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. తన ప్రత్యర్థి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అరాచకాలపై మండిపడ్డారు. ఆయన అరాచకాలను తట్టుకోలేకే కార్పొరేటర్లు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెసులో చేరుతున్నారని వివరించారు. ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, సుడా డైరెక్టర్ ముక్తార్ దంపతులు కాంగ్రెస్‌లో చేరిక సందర్భంగా ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల మాట్లాడారు. మూడు, నాలుగు వేల మందికి ప్రజాప్రతి నిధులుగా ఉన్న కార్పొరేటర్లు అనేక అవమానాలకు తాళలేక బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులను పీడించే ప్రభుత్వం ఉంది కాబట్టి... ఆ ప్రజాప్రతినిధులు అందరూ స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. అనేక మంది ప్రజాప్రతినిధులపై పీడీ యాక్టులు నమోదు చేసి.. రోజుల తరబడి జైళ్లలో ఉంచారన్నారు. తీవ్ర నేరాలు చేసిన వారు సైతం అన్ని రోజుల పాటు జైళ్లలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు జరుగుతున్నది ప్రజా వ్యతిరేక, అన్యాయపు, అక్రమ, అవినీతి పాలన అన్నారు. ఇంతటి అన్యాయపు పాలనను చూసి విసిగి వేసారి నా ప్రజలు తండోప తండాలుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. ప్రజలతో ఉన్న ఈ ప్రజాప్రతినిధులు అంతా ప్రజా ఆలోచనకు అనుగుణంగా ఉండాలనే కాంగ్రెస్‌లోకి వస్తున్నారని అన్నారు. గెలిపించిన ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఉండాలనే తలంపుతో... కాంగ్రెస్‌ను గెలిపించుకునేందుకు విచ్చేసిన కార్పోరేటర్లందరికీ తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. ఈ 15 రోజులపాటు కష్టపడి పని చేసి దుర్మార్గపు పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ గా ఫాతిమా జోహారా కాంగ్రెస్‌లో చేరడంపై ప్రశంసలు వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్లకు సైతం ఇలాంటి అభినందన వెల్లువలా వచ్చినట్లు తెలిపారు.మీడియా సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జావేద్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మిక్కిలినేని మంజుల, రఫిదాబేగం, కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, ముస్తఫా, చావా నారాయణ రావు, కొప్పెర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి విజయం కోసం ప్రచారం

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని చొప్పకట్లపాలెంలో సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయం కోసం సిపిఎం నాయకులు కార్యకర్తలు మంగళవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కిలారి సురేష్ శాఖా కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, బోయినపల్లి పున్నయ్య ఇంటింటికి వెళ్లి పాలడుగు భాస్కర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొప్పాల అజయ్ కుమార్, రచ్చ మధుసూదన్‌రావు, మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | నవంబర్ 15 2023 www.navatelangana.com

ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ సత్యనారాయణ

నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి డైరెక్టర్(ఇ&యం) డి.సత్యనారాయణ రావు మంగళవారం ఏరియాలోని జెకె 5 ఉపరితల గనిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌కు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్, సహజ వనరులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే, ఇల్లందు ఏరియా మనుగడకు దోహదపడుతుందని, ఇల్లందుకు పూర్వపు వైభవం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జి.యం.జాన్ ఆనంద్, జి.యం(సర్వే) పి.ఎస్.కే.రవి, జి.యం(సోలార్) జానకిరామ్, ఎ.జి.యం కుమార్, కే.వి రావు మరియు ఇల్లందు ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి పాల్గొన్నారు.

రేపు బోనకల్‌లో పాలడుగు భాస్కర్ ప్రచారం

నవతెలంగాణ- బోనకల్

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఈ నెల 16న మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 7 గంటలకు బోనకల్, 8 గంటలకు చిరునోముల, 10 గంటలకు చొప్పకట్లపాలెం, 12 గంటలకు ముష్టికుంట్ల (లంచ్ బ్రేక్) గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. 4 గంటలకు గోవిందాపురం ఏ, 5 గంటలకు ఆళ్ళపాడు, 7 గంటలకు రాయన్నపేట, 8 గంటలకు కలకోట, 9 గంటలకు మోటమర్రి పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వార్డు మెంబర్

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామం కాంగ్రెస్ యూత్ నాయకుడు పాలకవర్గ సభ్యుడు మరీదు వెంకయ్య గౌడ్, అల్లిక కాశయ్య, పదిలం కొండలు బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు సమక్షంలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన కొత్త వారిని పాతవారు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతనికి మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు పలువురు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి భవన్ లో నెహ్రు జయంతి

నవతెలంగాణ-ఖమ్మం

నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) లో చాచా నెహ్రు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సౌజన్య, ఏఐసీసీ మెంబర్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి అమర్జహా బేగం, జిల్లా ఏఐఎన్టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజా హిద్ హుస్సేన్, కార్పొరేటర్లు పగడాల మంజుల, రఫేదా బేగం, రావూరి కరుణ, పాకాలపాటి విజయ నిర్మల, గజ్జెల లక్ష్మి, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర , ముస్తఫా, శేషగిరిరావు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ ప్రసాద్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

ఖమ్మం : మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ హృదయ మెనాన్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు, ప్రతిభ కనబర్చిన వారికి స్కూల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తొలుత పాఠశాలలో మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కామరాజు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్‌లో బాలల దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ ఖమ్మం



నగరంలోని శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, చిన్నారుల ఆటపాటలతో వారి కేరింతల నడుమ ఘనంగా నిర్వహించారు. తొలుత డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు , కొండా కృష్ణవేణి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కామేపల్లి జెడ్పీటీసీ బీఆర్ఎస్‌లోకి చేరిక

నవతెలంగాణ-కామేపల్లి



జెడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో మంత్రి హరీష్ రావు సమక్షంలో హైదరాబాదులో చేరారు. కామేపల్లి మండలానికి చెందిన బానోతు వెంకట్ ప్రవీణ్ కుమార్ నాయక్ కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పిటిసిగా పోటీ చేసి గెలుపొందారు. నేడు కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం దక్కకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. వీరితో పాటు ఎంపీటీసీ శంకర్ నాయక్ చేరారు.

ప్రజల అభిమానమే నన్ను విజయ తీరాలకు చేర్చుతుంది



రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

నేను ఇక్కడ వాడిని, ఇక్కడే చదువుకున్న, ఖమ్మంపై నాకున్న ప్రేమ బయట నుండి వచ్చిన వ్యక్తికి ఉండదని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రాంతం లోని 33, 34, 35, 36వ డివిజన్‌లో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ మాట్లాడుతూ.. నేను ఇక్కడి భూమి పుతడను.. ఖమ్మం బిడ్డను రెండు సార్లు నన్ను ఆదరించి గెలిపించిన విధంగానే మళ్ళీ ఈ సారి కూడా గెలిపించాలని పువ్వాడ కోరారు. నాపై గెలవలేక నా నామినేషన్ ను తిరస్కరించాలని ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి విషం చిమ్ముతున్నాడని, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసారని అన్నారు. ఖమ్మంలో కనీసం కాకరకాయ కూడా పంచని వాడు ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి తగుదునమ్మా అంటూ ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడని విమర్శించారు. అతని 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరిని ఎదగనివ్వకపోగా వెన్ను పోట్ల పొడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఒకప్పుడు కనీస సదుపాయాలు లేని ఖమ్మం నుండి నేడు ఆదర్శవంత ఖమ్మంగా తీర్చిదిద్దిన అని అన్నారు. ఖమ్మంకు శ్రీ రామ రక్ష అయిన నన్ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలను కోరారు. ఇక్కడ అభివృద్ధి చేసింది ఎవరు. చేసేది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, వాళ్లకు నాపై ఉన్న అభిమానమే నన్ను విజయ తీరాలకు చేర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు, వేములపల్లి వెంకటేశ్వర్లు, అమరాగాని వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లోకి చేరిన రుద్ర ప్రదీప్

యువకుడు, ఉత్సహావంతుడు రుద్ర ప్రదీప్ బీజేపీకి రాజీనామా చేసి మంగళవారం 24వ డివిజన్ నందు ఏర్పాటు చేసిన సభలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు వెంకటప్పయ్య, మల్లయ్య స్వామి, దార్ల శంకర్, కిరణ్ కుమార్, కమటం శ్రీను, ఎస్ రమేష్, షేక్ సైదావలి, షేక్ చిన్న సైదులు, అల్లాఉద్దీన్, జి వాసు, రోశయ్య, వీరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి దేశ ప్రగతికి పట్టుగొమ్మలు

శ్రీచైతన్య పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

నేటి బాలలే రేపటి దేశ ప్రగతికి పట్టుగొమ్మలని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరక్టర్ శ్రీ విద్య అన్నారు. స్థానిక మమత అసుపత్రి రోడ్లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గోన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే ఒక నిర్ధిష్టమైన ప్రణాళికను ఎంచుకొని ఆ ప్రణాళిక దిశగా ముందుకు కొనసాగాలన్నారు.

ఛాఛా నెహ్రుకు బాలలంటే ఇష్టమని ఆయన పుట్టిన రోజుకు గుర్తుగా జరుపుకునే బాలల దినోత్సవంలో తాము పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. పెద్దలు, ఉపాధ్యాయులు పట్ల విద్యార్థులు గౌరవ మర్యాదలతో మెలగాలని, క్రమశిక్షణతో విధేయులుగా ఉండాలని ఆయన హితవు పలికారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఆనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమములో డివియం. చేతన్ మాథూర్, కోలర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్.శర్మ, రాజ్ కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



నేటి బాలలే రేపటి పౌరులు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కలెక్టరేట్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పాల్వంచ

దేశ భవిష్యత్తు పిల్లలే అని, నేటి బాలలే రేపటి పౌరులని వారి ఉన్నతికి తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు అమ్మ ఒడే ప్రథమ బడి అని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. నేటి తరం బాగా చదువుకుంటే ఉన్నత ఉద్యోగం సాధించి భవిష్యత్తులో తల ఎత్తుకొని తిరిగే ఉద్యోగం సాధిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్‌లో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ రాజు, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, డీపీఆర్వో శ్రీనివాస్, ఇంటర్మీడియట్ విద్యా అధికారి సులోచన రాణి, డీఈఓ వెంకటాచారి, బాలల హక్కుల సంఘం చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్ట్ ప్రారంభం

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టును మాజీ శాసనసభ్యురాలు చంద్రావతి, హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ప్రారంభించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు కానుకగా అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ వారిచే సువిశాల ప్రాంగణంలో సుమారు రూ.7 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా, ఖర్చుకు వెరవకుండా శాశ్వతమైన బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, మా పాఠశాల ప్రారంభం నుండి ఇప్పటి వరకు జరిగిన స్థానిక, రాష్ట్రస్థాయి , జాతీయ స్థాయి పోటీలలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తుండం, వెనుక పాఠశాల స్థాయిలో ఇస్తున్న శిక్షణ ఎంతగానో తోడ్పడిందని ఇంకా మెరుగైన ఫలితాలు విద్యార్థులకు అందించాలనే అభిలాషతో బాస్కెట్బాల్ కోర్టును ప్రారంభించామని విద్యార్థినీ, విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు.

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీసు అధికారుల శిక్షణ సమావేశంలో పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-ఖమ్మం



జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు, ఎన్నికల విధులు, విధివిధానాలు, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని, మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌ను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు గణేష్, హరికృష్ణ, బస్వారెడ్డి, రహెమాన్, రామానుజం, సారంగపాణి, ప్రసన్న కుమార్, రవికుమార్, శివరామయ్య, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.